జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 07 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 122 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

**అయోధ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్**

అయోధ్య,జూలై6(ప్రజాజ్యోతి): అయోధ్య విరాళాల చోరీ ఘటన నేపథ్యంలో శ్రీ రామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియమితులయ్యారు. చంపత్ రాయ్ రాజీనామాను ఆమోదించిన ట్రస్టు.. ఆయన స్థానంలో తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణమోహన్‌కు బాధ్యతలు

మిగతా1 2లో..

## ఎసిబికి చిక్కిన చేర్యాల తహసిల్దార్

సిద్దిపేట,జూలై6(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్ ఏసీబీకి చిక్కారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు నాలా కన్వర్షన్ కోసం ఓ రైతు వద్ద తహసీల్దార్ లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రూ.70వేలు తీసుకుంటూ ఆయన పట్టుబడ్డారు. దిలీప్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ

గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్

ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు



న్యూఢిల్లీ,జూలై6(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు

మిగతా 2లో..

## కోట్లలో ఆస్తులు!?

**బినామీల పేర్లపై భారీగా ఆస్తులు!**

**సోదాల్లో రూ.200 కోట్లు బట్టబయలు**

- రూ.1000 కోట్లు ఉండొచ్చని అంచనా!?
- డీఎస్పీ భీమ్ రెడ్డి కేసులో వెలుగులోకి

తెలంగాణలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో హైదరాబాద్‌లోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ లో పని చేస్తున్న డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి అక్రమ ఆస్తుల కేసు తీవ్ర రూపం దాల్చింది. జులై 2న ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డి నివాసం సహా 15-16 స్థలాల్లో ఏకకాల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ.200 కోట్ల విలువైన బినామీ ఆస్తులు బయటపడ్డాయి. మార్కెట్ వాల్యూ ప్రకారం ఇది ఇంకా ఎక్కువగా ఉండవచ్చనీ.. రూ.1000 కోట్ల దాకా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భీమ్‌రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు సమకూర్చుకున్నారనే ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది.



హైదరాబాద్(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో హైదరాబాద్‌లోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ లో పని చేస్తున్న డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి అక్రమ ఆస్తుల కేసు తీవ్ర రూపం దాల్చింది. జులై 2న ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డి నివాసం సహా 15-16 స్థలాల్లో ఏకకాల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సుమారు రూ.200 కోట్ల విలువైన బినామీ ఆస్తులు బయటపడ్డాయి. మార్కెట్ వాల్యూ ప్రకారం ఇది ఇంకా ఎక్కువగా ఉండవచ్చనీ.. రూ.1000 కోట్ల దాకా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భీమ్‌రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు సమకూర్చుకున్నారనే ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. సోదాల సమయంలో ఆయన నివాసం నుంచి రూ.3.6 లక్షల నగదు, బినామీదారు ఇంటి నుంచి రూ.40 లక్షల నగదు, సుమారు 2 కేజీల బంగారు ఆభరణాలు, 20 కేజీల వెండి వస్తువులు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు సుమారు రూ.19.91 లక్షలు వసూలు చేశారు. అంతేకాకుండా 23 విదేశీ మద్యం బాటిళ్లు కూడా లభ్యమయ్యాయి, దీనిపై ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సూచించారని

మిగతా 12లో..

## పివోకేలో మళ్లీ నిరసనలు

- రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు
- పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి
- భారత్ సాయం కొందరి అభ్యర్థన



శ్రీనగర్,జూలై6(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో

మిగతా 12లో..

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

- తారామతి బారాదరి, దుర్గం చెరువుల అభివృద్ధి
- మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌ల ఆధునికీకరణ
- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు
- పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్దం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు. గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను

మిగతా 2లో..



## పాత ఫర్నీచర్ సేకరణకు జీహెచ్‌ఎంసీ నిర్ణయం

**కాల్వలు, రోడ్లపై పడేయకుండా చర్యలు**

హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): భాగ్యనగర వాసులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఇంట్లో పనికిరాని పాత పరుపులు,

మిగతా 12లో..

## జూన్ 2028 నాటికి ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

- కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు
- ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు
- ఎ÷-లోరైడ్ బాధిత గ్రామాలకు తాగునీటి భరోసా
- టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి
- మూడింతలు పెంచిన సిబ్బంది... పనులు వేగవంతం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. +రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక

మిగతా 2లో..



## కాళేశ్వరంపై పాపం కడుక్కోండి

- అసెంబ్లీకి వచ్చి నిజాలు చెప్పండి
- లక్ష కోట్లు ఎలా,ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పాలి
- పేదలకు ఎందుకు ఇళ్లు నిర్మించలేదో చెప్పండి
- కేసీఆర్‌కు సవాల్ చేసిన మంత్రి పొంగులేటి

సిద్దిపేట,జూలై6(ప్రజాజ్యోతి): గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చిందని కానీ, పేదవాడికి ఒక సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం వారికి మనసు రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్లే, దాన్ని ఓపెన్ చేసింది

మిగతా 2లో..

## డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో నమోదైన కేసులో డీఎస్పీ భీమ్‌రెడ్డిని ఏసీబీ అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. ఇటీవల నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో ఆస్తులు బయటపడటంతో ఆయనపై ఏసీబీ అధికారులు చర్యలు వేగవంతం చేశారు.

ఐదు రోజుల క్రితం ఏసీబీ అధికారులు భీమ్‌రెడ్డితో పాటు ఆయన బంధువులకు సంబంధించిన నివాసాలు, ఇతర ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించాచిన విషయం తెలిసిందే. తెలంగాణలోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో చేపట్టిన ఈ దాడుల్లో పలు విలువైన ఆస్తులు, పత్రాలను ఏసీబీ అధికారులు

మిగతా 12లో..



# సంపాదకీయం

## హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తా చెదారం నిండిన కిచెన్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఇలా ఒక్కటేమిటీ అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధ్యాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహారపదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయట పెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరి వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం. ఇటీవల నగరరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపు కొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దుమాసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారయ్యింది. కొంతకాలం పాటు ఎవకవరు కూడా హోటల్‌కు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు. ప్ర.ంలో హైదరాబాద్ అంటే ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటి రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశీయులు అనేకమంది ర ఓజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిభ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగయం ఏం కాను. మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉ ందన్న నిజాలు దాడులతో తెలిసింది. ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూ స్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగ స్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేక పోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలు కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది రకమైన అభివృద్ధి అన్నది ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలొస్తే నాలాలు పొంగడం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు తలపించడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచిదా అన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశ హర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసి పోవాల్సిందే. అలాగే పరిశుభ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉండాలి. సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్ల వస్తున్న ఉపద్రవంగా గుర్తించాలి. హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదర్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోట్‌లను మూసేయాలి. జరిమానాలు విధించాఇ. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను పట్టుకోవాలి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్సేఫ్టీ ఆడిట్ విధానాన్నితీసుకు రావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పుడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగటం తప్పదు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ నేటితో పూర్తి కావాలి

### పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించాలి
### బిఎల్‌వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలి
### కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): ఈ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించి వందశాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. అదనపు సిఇఒ వాసం వెంకటేశ్వర్లు తో కలిసి సోమవారం ఎస్ఐఆర్ పక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమ పురోగతిపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో సూపర్ వైజర్ల ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎక్కడైతే బిఎల్‌ఒలు బలహీనంగా ఉన్నారో వారిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో వారికి సూపర్ వైజర్లు సహకరించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో స్థానికంగా వాలంటీర్లను గుర్తించి వారి ద్వారా పూరించేందుకు ఓటర్లకు సహకరించాలని సూచించారు. సంబంధిత సూపర్ వైజర్ల ఫోన్ నెంబర్లను మీడియా ద్వారా తెలియజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. హైదరబాద్లో ఇప్పటికే ప్రారంభమైన 16 హెల్ప్ డెస్క్ లతో పాటు అవసరమైన చోట అదనంగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. పూర్తయిన ఎన్యూమరేషన్ ఫారాలలో సదరు ఓటరు, బిఎల్‌ఒ సంతకాలు ఉండేలా చూడాలని దీంతో పాటు ఫోటోలు ఉండేలా చూడాలని సిఇఒ ఆదేశించారు. ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ పక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలకు సంబంధించి డిజిటలైజేషన్ పక్రియను ప్రారంభించాలన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పక్రియను కూడా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో వారి పేర్లు ఉండేవిధంగా చూడాలన్నారు. ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా బిఎల్‌ఒలు సరి చూసు కోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో మరోసారి బిఎల్‌ఒలకు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. బిఎల్‌ఒలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలతో సమావేశాలు జరిగేవిధంగా చూడాలని, సర్ పక్రియపై వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఇఒ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎన్నికల అధికారి చారి, డిప్యూటీ కలెక్టర్ చెన్నయ్య, చిరంజీవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరు రోజుల పాటు ప్రధాని
# విదేశీ పర్యటన



మొదటిపేజీ తరువాయి..

వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి



నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ
# టన్నెల్ పూర్తి



మొదటిపేజీ తరువాయి..

భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు.

టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవంతమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే పక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, ఎ÷-లోరైడ్ బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై పాపం కడుక్కోండి

మొదటిపేజీ తరువాయి..

వాళ్లే, చివరకు అది కూలిపోయింది కూడా వాళ్ల హయాంలోనేనని మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు వాళ్లే కాళేశ్వరం దగ్గరకు పోయి తామేదో చేశామంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉ ందన్నారు.సిద్దిపేట జిల్లా ములుగులో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లపట్టాలను



అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే కింద ఉన్న ప్రాంతమంతా కొట్టుకుపోతుందని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించినా, బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు కట్టినప్పుడు గత పాలకులకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. కేవలం అధికారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపడం ఆపాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి. కాళేశ్వరాన్ని ఎలా కట్టారో సమాధానం చెప్పి.. తాము చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని సవాల్ విసిరారు. వారు ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదికగా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్ సభకు వచ్చి కాళేశ్వరంపై పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరం కట్టారని.. ఆ ప్రాజెక్టు పేరుతో నిధులు మెక్కారని ఎద్దేవా చేశారు. కానీ నిందలేమో తమ ప్రభుత్వంపై వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. ప్రతిసారి క్రరు కాల్చి వాత పెడుతున్నారని హెచ్చరించారు. పేదోడి కష్టం తెలియని బీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రం కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. అధికారం కావాలనే దాహంతో తమ ప్రభుత్వంపై నిందలు మోపడం బీఆర్ఎస్ నేతలు ఆపాలని హితవు పలికారు. చిత్తశుద్ధితో సలహాలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీకి రావాలని కోరారు. ప్రపంచంలో ఉన్న ఏడు వింతలు కాదని.. ఎనిమిదో వింత కాళేశ్వరమని ఆనాడు చెప్పిన పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. కాళేశ్వరం ఎలా కట్టారో చెప్పాలని, కేసీఆర్ తెలంగాణకు చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అసంపూర్తిగా కట్టి మధ్యలోనే వదిలేశారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. గుడిసెలు లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వదిలేసిన ఆ అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అన్నింటినీ రిపేర్ చేసి త్వరలోనే పేదలకు అందిస్తామని భరోసా ఇచ్చారు. అవసరమైతే తల తాకట్టు పెట్టి అయినా సరే, అర్హులైన ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే తమ ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 32 వేల పూరి గుడిసెలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో ఇవ్వలేక పోయిన వాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇస్తామని.. వారికే మొదటి ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. ఏ పార్టీల్లోని లబ్దిదారులైనా.. పైరవీ లేకుండా చిత్తశుద్ధితో ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో సిద్దిపేట గజ్వేల్, సిరిసిల్ల, నియోజకవర్గాల్లో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అత్యధికంగా కట్టుకున్నారని చెప్పారు. వేరే నియోజకవర్గాల్లో అరకొరగా 50, 60 ఇళ్లు కట్టి అసంపూర్తిగానే వదిలేశారని తెలిపారు. రెండోవిడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వ్యాఖ్యానించారు. గతంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు కూడా డబ్బులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించామని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 500 ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

అప్పగించింది. ఈ విషయాన్ని ట్రస్టు కోశాధికారి గోవింద్ గిరి మీడియాకు వెల్లడించారు. అయోధ్య విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి రావడంతో నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం నుంచి దాదాపు 3 గంటలకు పైగా కొనసాగిన ఈ సమావేశానికి ట్రస్ట్ ఛైర్మన్ నృత్యగోపాల్ దాస్‌తో పాటు తొమ్మిది మంది శాశ్వత సభ్యుల్లో ఏడుగురు హాజరు కాగా.. చంపత్ రాయ్, మిశ్రా మాత్రం హాజరు కాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశం అనంతరం గోవింద్ గిరి మాట్లాడుతూ.. ఆలయంలో చోరీకి గురయ్యాయని చెబుతున్న విలువైన వస్తువులన్నింటినీ ప్రదర్శిస్తామన్నారు. చంపత్ రాయ్‌ను సమర్థిస్తూ.. తన దృష్టిలో ఆయన నిష్కళంకుడు అన్నారు. ఆలయ ఉ ద్యమం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ప్రశంసించారు. విరాళాల చోరీకి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సనాతనంపై ఆకస్మికంగా ప్రేమను ప్రదర్శిస్తున్న వారు హిందువులను విభజించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే, ఈ కేసులో దోషులుగా తేలిన వారికి తగిన శిక్షలు ఉంటాయని తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కృష్ణమోహన్ తెలిపారు. ఈ ఘటనతో తమ ప్రతిష్ఠ దెబ్బతిందన్న ఆయన.. ట్రస్టీలందరూ భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, ట్రస్టు లక్ష్యాలకు అనుగుణంగా విరాళాలను సమర్థంగా నిర్వహించేలా కృషిచేస్తారని తెలిపారు.

## ముఖర్జీ సేవలు నిరుపమానం

### దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి
### హైడ్రా తీరుపై మరోమారు ఆగ్రహం

హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమిషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఇళ్లు, నిర్మాణాల విషయంలో మాత్రం మెరుపు వేగంతో నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా బుల్డోజర్లతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. ఒవైసీ కుటుంబానికి చెందిన బారిష్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని దుయ్యబట్టారు. సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌ను ఆక్రమించి ఈ క్యాంపస్ నిర్మించారనే ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుని, ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా సర్కారు తీరు మారలేదన్నారు. హైడ్రా, విద్యాశాఖ సహా పలు శాఖల నుంచి కోర్టు వివరాలు కోరినా, సామాన్యులపై చూపించే తొందరపాటును ఫాతిమా కాలేజీ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌ను యావత్ ముస్లిం సమాజానికి ఏకైక ప్రతినిధిగా భావిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. హైడ్రా చర్యల వల్ల ఎంతోమంది పేద ముస్లింల ఇళ్లు కూలిపోయి, వారి జీవనోపాధి దెబ్బతిన్నప్పుడు మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు. ఒవైసీ సోదరుల సొంత ఆస్తుల విషయానికి వచ్చేసరికి మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే తాటిపైకి వస్తున్నాయన్నారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లతో విధ్వంసం సృష్టించి, కాంగ్రెస్-మజ్లిస్ రాజకీయ బంధం కోసం పెద్దల ఆస్తులకు నిరంతర రక్షణ కల్పించడమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యతగా మారిందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ 'ఒకే చట్టం, ఒకే న్యాయం' అనే సూత్రాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## గంజాయి సాగుచేసే వారిపట్ల కఠన చర్యలు

### తీవ్రవాదులుగా గుర్తించ చర్యలు తీసుకుంటాం
### తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం,జూలై6(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో గంజాయి రవాణాను అరికట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే దాడులు చేపట్టి పెద్ద ఎత్తున అరికట్టే చర్యలు చేపట్టామని అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో



నూతన పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి డ్రగ్స్‌పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగును చేసే వారిని తీవ్రవాదుల కంటే ఎక్కువగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన సూచించారు. ప్రజలకు ఆటంకం కలగకుండా శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులకు తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు వివరించారు. యువత డ్రగ్స్‌కి అలవాటు కాకుండా ఉండేందుకు కఠినమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్తగా మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని పోలీసులకు స్పష్టం చేశారు.

## నేరడిగొండలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నేరడిగొండ, జూలై 06 (ప్రజా జ్యోతి) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నదాతలకు ఎలాంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైతుబంధు' నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షానే ఉంటుందని, రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పాలాభిషేక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డితో పాటు డీసీసీ జనరల్ సెక్రెటరీ వసంతరావు, బ్లాక్ ప్రెసిడెంట్ ప్రఫుల్ చందర్ రెడ్డి, అగ్గు రమేష్, ఉట్నూర్ రామ్ లక్ష్మణ్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ సోనాల మండల కేంద్రంలో నిర్మించాలి..

**ఎఐసిసి విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్**




**సోనాల, జులై 06 (ప్రజాజ్యోతి) :** సోనాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ పబ్లిక్ స్కూల్ విశిష్టతను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరిస్తూ సోనాల మండలంలోని దాదాపు గిరిజన మరియు పేద మధ్యతరగతి కుటుంబీకులు ఉంటారని విద్య యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్ సోనాల లో నిర్మాణం చేస్తే విద్యార్థు సౌకర్యాలతో పాటు మంచి విద్య అందుతుందన్నారు. అదేవిధంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లకు విన్నవించామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోనాల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శిలు లోలపు పోశెట్టి చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్ సర్పంచులు గైక్వాడ్ శ్రీరామ్, లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, మాధవరావు, భీంరావు, ప్రకాష్, పరశురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఎస్.ఐ ఉదయ్ కిరణ్**



**జన్నారం, జూలై 6 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. వాగులు, వంకలు, కాలువలు, చెరువులు పొంగిపొర్లుతున్న సమయం లో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని, వరద నీటిలో సెల్ఫీలు తీసుకోవడం, వీడియోలు చిత్రీకరించడం, వినోదం కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం మానుకోవాలని అన్నారు. భారీ వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత గోడలు, శిథిల భవనాల సమీపంలో నిలబడవద్దని, తెగిపోయిన విద్యుత్ తీగల కనిపిస్తే వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వర్షం కారణంగా రోడ్లు జారుడుగా ఉంటాయని, అధిక వేగం, ప్రమాదకర ఓవర్ టేకింగ్ కు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, 4 చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అత్యవసరమైతే తప్ప రాత్రి వేళలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. పశువులను వరద ప్రవాహాలు, విద్యుత్ తీగల సమీపానికి వెళ్లకుండా చూసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దివ్యాంగులకు ముందుగానే సహాయం అందించాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు వదంతులను నమ్మవద్దని,వాటిని షేర్ చేయవద్దని, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని తెలిపారు. వరదల వల్ల రహదారి మూసివేతలు, ట్రాఫిక్ మళ్లింపులు ఉంటే పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ఏదైనా ప్రమాదం వరదలో చిక్కుకోవడం లేదా సహాయం అవసరమైతే వెంటనే డయల్ 112కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అంబులెన్స్‌లో పురుడు పోసిన 108 సిబ్బంది



**జన్నారం, జూలై 6 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని సింగరాయపేట గ్రామానికి చెందిన శ్రీలత కి సోమవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో, ఆశా వర్కర్ తిరుమలకి సమాచారం ఇచ్చిన వెంటనే 108 కి కాల్ చేయగా, హుటాహుటిన 108 సిబ్బంది అక్కడికి చేరుకొని లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికమవడం గమనించిన సిబ్బంది అక్కడే ఆపి పండంటి ఆడ శిశువుకి పురుడు పోశారు.అనంతరం లక్షెటిపేట ఆస్పత్రికి తరలించారు. 108 అంబులెన్స్ ఈఎంటి రమేష్ పైలెట్ రఫీక్ లకు శ్రీలత కుటుంబ సభ్యుల తో బాటు బంధువులు అభినందించారు.

## రైతుబంధు పాత బకాయిలను వెంటనే చెల్లించాలి

**బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకుడు మజర్ డిమాండ్**



**నేరడిగొండ, జులై 06 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇవ్వాల్సిన రైతు పెట్టుబడి సాయం (రైతుబంధు/రైతు భరోసా) బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా నాయకులు మజర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు సాగు పెట్టుబడి సకాలంలో అందకపోవడంతో అప్పులు చేసి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మజర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విడతల వారీగా అందించే రైతు భరోసా నిధులను ప్రభుత్వం కొందరికి వేసి, మరికొందరికి వేయకుండా వివక్ష చూపుతోందని మండిపడ్డారు. గత విడతలో నెలకొక ఇన్‌స్టాల్‌మెంట్ చొప్పున ఏకంగా కేవలం 2 ఎకరాలకే రైతుభరోసాను పరిమితం చేసి రైతులను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాల వారీగా ఎంత మొత్తం బకాయి ఉందో ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని మజర్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఆనాడు కేసీఆర్ చెప్పిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వం రైతుబంధుకు 'రాంరాం', దళితబంధుకు 'జైభీం' పలికిందని ఎద్దేవా చేశారు.

రూ. 21 వేల కోట్ల బాకీ అధికారం కోసం రైతులకు అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక 3 సార్లు రైతుబంధు నిధులను ఎగ్గొట్టిందని మజర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం చూపిన 2026 వానాకాలం నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో 1,18,92,952.11 ఎకరాలకు గాను 3 విడతల్లో దాదాపు 21 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు బాకీ పడిందని లెక్కలతో సహా వివరించారు. ఈ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతుల సంక్షేమమే ప్రథమ బాధ్యతగా గుర్తుంచుకోవాలని మజర్ హితవు పలికారు. రైతుల హక్కైన పెట్టుబడి సాయాన్ని పూర్తిగా చెల్లించకపోతే, రాబోయే రోజుల్లో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి







**– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**ఖానాపూర్ జులై 6 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి (వాంకిడి) జూలై 06 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమానికి అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి కలసి అర్జీల స్వీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, చట్ట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని, లాంగ్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన ముఖ్యమైన అర్జీల వివరాలు వాంకిడి మండలం, తేజాపూర్ శ్యాంరావు అనే వ్యక్తి తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పిం చారు. తిర్యాణి మండలం, అవలగూడ గ్రామం బుర్క వెంకటి తనకు గతంలో వస్తున్న పింఛన్ ఆగిపోయిందని తిరిగి పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం, వక్కులం గ్రామం శ్రీరాముల పార్వతి అనే మహిళ తమ తండ్రి పేరిట గల భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకున్నం దున తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. కాగజ్‌నగర్ మండలం అంకుశాపూర్ గ్రామం చునార్కార్ మురళీబాయి తన భూమి పట్టా గురించిన సమస్యపై దరఖాస్తు చేసుకున్నారు.

**కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, రాంనగర్ (కాపువాడ):** శేఖ నాబోతుమ్మ తమ కాలనీలో గల రహదారిని ఆక్రమించి ఇల్లు నిర్మాణం చేస్తున్నందున చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. తిర్యాణి మండలం భింభినిగూడ గ్రామం కొవ్వ పెద్ద రాజు తమ పట్టా భూమిలో ఎలాంటి ఒప్పందం లేకుండా పాఠశాల భవన నిర్మాణం చేపట్టడంపై తగిన చర్యలు తీసుకోవాలని దరఖాస్తులు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా గనుల్లో వరుస ప్రమాదాలు ఆందోళనకరం

**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి.జనక్ ప్రసాద్**





**మంచిర్యాల, 7,జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా గనుల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా.బి.జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్‌రావు నాయకత్వంలో డా. బి. జనక్ ప్రసాద్, కేంద్ర నాయకులు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ బృందం సభ్యులు పి. తిరుపతి రాజు, గరిగ స్వామి, ల్యాగల శ్రీనివాస్ తదితరులు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌ను కార్యాలయంలో కలిసి గనుల్లో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, జూన్ 5న ఆర్కే న్యూటెక్ గనిలో హాలర్ ఆపరేటర్ బి.వంశీకృష్ణ తీవ్ర ప్రమాదానికి గురికావడం, జూన్ 7న ఎస్ఆర్‌పీ-3 గనిలో ట్రామర్ కార్మికుడు దండు శ్రీకాంత్‌తో పాటు మరో కార్మికుడు గాయపడటం, తాజాగా ఎస్ఆర్‌పీ-3 గనిలో సైడ్ ఫాల్ కారణంగా కోల్ కట్టర్ కార్మికులు మహేందర్, రవి, సంపత్ ప్రమాదానికి గురికావడం వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంద న్నారు. సీనియర్ కార్మికులు, మైనింగ్ సూపర్‌వైజర్లతో మాట్లాడి వివరాలు సేకరించిన అనంతరం సంబంధిత గనుల మేనేజర్ల పనితీరు లోపాలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉత్పత్తి లక్ష్యాల పేరుతో అధికారుల పర్యవేక్షణ లోపించడం, కార్మికులపై తీవ్ర పని ఒత్తిడి పెంచడం, తగిన మ్యాన్‌పవర్, పనిముట్లు, మెటీరియల్స్, భద్రతా పరికరాలు అందిం చకుండా పనులు చేయించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరో పించారు. ప్రమాదం జరిగిన వెంటనే విధుల్లో ఉన్న మైనింగ్ స్టాఫ్ ఉద్యో గులపై బాధ్యత మోపుతూ అధికారులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటు న్నారని విమర్శించారు. గనుల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో నిర్లక్ష్యం కారణంగా కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ సూపర్‌వైజర్లపై అనవసర ఒత్తిడి తగ్గించి, వారు సమర్థవంతంగా పర్యవేక్షించగల పరిధిలోనే పనులు కేటాయించాలని, అవసరమైన మ్యాన్‌పవర్, భద్రతా పరికరాలు, మెటీరియల్స్ అందించి ప్రమా దరహిత వాతావరణం కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికుల్లో నెలకొన్న ప్రాణభయాన్ని తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే ఈ అంశాన్ని ఉన్నతాధికారులతో పాటు డీజీఎంఎస్ దృష్టికి కూడా తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్‌రావు, కలవేని శ్యామ్, జీవన్ జోయల్, పేరం రమేష్, ఏ. రవీందర్ రెడ్డి, పెన్నింటి మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, జీవన్‌రావు, వెంకటేశ్వర్లు తదితర ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏవీవీఎస్ నరసింహారావుకు ఘన సన్మానం



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా ఇరిగేషన్ శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏవీవీఎస్ నరసింహారావును టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి పదవి బాధ్యతల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఇరిగేషన్ శాఖలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ ఇంజనీర్‌కు శాఖ ఉద్యోగులు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా చీఫ్ ఇంజనీర్ కూడా శాఖ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, శివ ప్రసాద్, నరేందర్, కేజియా రాణి, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**సోనాల, జులై 06 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం కోసం సోనాల తహసిల్దార్ మల్లేష్ గారితో కలిసి స్థలం పరిశీలించారు. ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల కేంద్రంలో తహసిల్దార్ నూతన కార్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్లు మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే త్వరలోనే కార్యాలయం నిర్మాణం కోసం భూమి పూజ జరుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, సర్పంచులు గైక్వాడ్ శ్రీరామ్, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు చెట్ల పెల్లి సుధీర్ కుమార్, జ్ఞానేశ్వర్, మాధవీ. భీంరావు, ప్రకాష్, పరశురాం, బిజెపి నాయకులు పోతన్న, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌ను పర్యవేక్షించిన ఏ సిడిపిఓ



**కొమరం భీం జిల్లా ప్రతినిధి(వాంకిడి) జులై 06 ప్రజా జ్యోతి :** కొమరంభీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం లోని చిన్న వాంకిడి అంగన్వాడి సెంటర్‌ను మండల అంగన్వాడి ఏసిడిపిఓ సూపర్వైజర్ పర్యవేక్షించి సెంటర్లో గల మౌలిక వసతులును పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాల ప్రజలకు పసి పిల్లలనుండి ప్రజాసేవలో అంగన్వాడీ సెంటర్ల కొనసాగడం ఇందులో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– ప్రజావాణిలో ఫిర్యాదు**



**జన్నారం, జూలై 6 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి కుంటని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున కిష్టాపూర్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపలు పడితే కానీ జీవనోపాధి లేని మత్స్యకారుల చెరువులను కబ్జా చేసి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకొని చెరువును తిరిగి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ కిష్టాపూర్ చీఫ్ ప్రమోటర్ శాఖపురం రవి, కునారపు భీమరాజు, కునారపు చంద్రయ్య, తోకల సాయి, తోకల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి) :** దేశ సమగ్రత కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా మంచిర్యాలలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, దేశ సమగ్రత, జాతీయ ఐక్యత కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదనే లక్ష్యంతో ఆయన కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు కోసం పోరాటం చేశారన్నారు. దేశ ప్రయోజనాలు, జాతీయ సమైక్యత కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శమని తెలిపారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు దుర్గం అశోక్, గాజుల ముఖేష్ గౌడ్, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, కస్తూరి నాగరాజు, బోట్ల సత్యం, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ స్వప్న రాణి, బింగి ప్రవీణ్, నాంపల్లి శ్రీనివాస్, అట్కాపురం సమ్మయ్య, గొల్ల మహేందర్, ముదాం మల్లేష్, ముల్కల్లా కుమార్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రైవేటు పాఠశాలలు సీజ్:ఎంఈఓ జి.సురేష్

మల్దకల్ జూలై 06(ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలను నిర్వహించాలని మండల విద్యాధికారి(ఎంఈఓ)జి.సురేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశుభ్రంగా నిర్వహించాలని,విద్యా





ర్థులకు తగిన వెలుతురు,స్వచ్ఛమైన గాలి వచ్చేలా తరగతి గదులను ఏర్పాటు చేయాలని సూచించారు.ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులు లేదా ఇతర ప్రైవేటు వాహనాలతో విద్యార్థులను రవాణా చేయరాదని,నిబంధనలకు అనుగుణంగా ఉన్న పాఠశాల బస్సులను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు.అలాగే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,పాఠశాల యూనిఫాంలను పాఠశాల ఆవరణలో విక్రయించరాదని,విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని,అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల్లో ఏ ఒక్కదానినైనా ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే పాఠశాలను సీజ్ చేస్తామని మండల విద్యాధికారి జి.సురేష్ హెచ్చరించారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు:అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల జూలై 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో అందిన వినతులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ వారం మొత్తం 89 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తారని పేర్కొన్నారు. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన కొందరు అధికారులకు ఇప్పటికే మెమోలు జారీ చేసినట్లు వెల్లడించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కావాల్సి వస్తే ముందుగానే ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని ఆదేశించారు.ఒకవేళ జిల్లా అధికారులు హాజరు కాలేని పరిస్థితుల్లో సంబంధిత శాఖల తర్వాతి స్థాయి అధికారులను తప్పనిసరిగా పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకం

- 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళి

వనపర్తి, జూలై 6 (ప్రజాజ్యోతి): అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసి, సామాజిక న్యాయానికి బాటలు వేసిన మహానేత, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టోజు బ్రహ్మచారి కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ, సమాన హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు బి. కృష్ణ, కోళ్ల వెంకటేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు ఈరపోగు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు విజయలక్ష్మి , విభూది మహేశ్వరి, క్రాంతికుమార్ గౌడ్, పీతంబర్, శ్రీనివాసులు, పాండు సాగర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గోర్ల జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంట్ శుభ్రపరిచే పనులు-7న నీటి సరఫరా లేదు

గద్వాల జూలై 06(ప్రజా జ్యోతి): గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా,ధరూర్ మండలంలోని రేవులపల్లి నీటి శుద్ధి కర్మాగారంలో శుభ్రపరిచే పనులు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 7వ మీ,తేదీన తాగునీటి సరఫరా నిలిపి వేయబడుతుంది.శుభ్రపరిచే పనులు పూర్తయిన అనంతరం యథావిధిగా తాగునీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు సహకరించి,అవసరమైన మేరకు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకోవాలని ఆయన సూచించారు.

# కృత్రిమ ఎరువుల కొరతను నిరోధించండి

-అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోండి

-కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తున్న డీలర్లపై రైతులు కలెక్టర్ కు ఫిర్యాదు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రైవేట్ ఎరువుల వ్యాపారస్తులు రైతులకు సృష్టిస్తున్న ఏరియా, డీఏపీ ఎరువుల కృతిమ కొరత సమస్యను పరిష్కరించి,రైతులకు ఎరువులు స్టాక్ లేదంటూ అడ్డగోలుగా వారికి ఇష్టం వచ్చినట్టు అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల డీలర్లపై జిల్లా వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని చేసినట్లు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ నారాయణపేట జిల్లా అధ్యక్షులు టి. వెంకట్రాములు ముదిరాజ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా రైతుల పక్షాన జిల్లా భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఎరువుల కోసం రైతుల పడుతున్న ఇబ్బందులను, అధిక లాభాల కోసం యూరియా డిఏపి ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తున్న ప్రైవేట్ ఎరువుల డీలర్ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు టి. వెంకట్రాములు కిసాన్ సంఘం సభ్యులతో పాటు రైతులతో కలిసి జిల్లా రైతాంగం తరపున కలెక్టర్ సిహెచ్ ప్రియాంకకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు టి. వెంకట్రాములు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే పత్తి,కంది నిత్తనాలు విత్తుకొని వరి పంట సాగుకు కోసం వరి నారుమడులు కట్టుకొని రైతులు సిద్ధమవుతున్నారని, సాగుచేసుకున్న పంటలు అధిక దిగుబడి రావాలంటే అవసరమైన ఎరువుల కొనుగోలుకు ఎరువుల దుకాణాలకు వెళ్లగా ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెచ్ఎసీఏ సెంటర్లలో నిబందనల ప్రకారం రూ.266/- లకు అమ్మ ఇచ్చిన యూరియా వ్యాపారులు మాత్రం రూ.300/-లకు అవుతున్నారని, మళ్ళీ వివిధ రకాల మందులు, విత్తానాలు కొంటేనే ఎరువులు ఇస్తామని అవసరం లేని వాటిని అంటగడుతున్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిఏపీ 1350/-లు మరియు 20.20.13 బస్తాపై 1500/- ఎంఆర్పి ఉండగా 1800 నుండి రూ.2150/-లు వరకు అధిక ధరకు విక్రయిస్తున్నారు. డిఏపీ ప్రభుత్వ ధర కాకుండా రూ.1800/-లు నుండి రూ.1900/- లకు అమ్ముతు డీలర్లు అధిక లాభాలు పొందుతున్నారు. అధికారుల పర్యవేక్షణలోపం వల్లనో మరేదో కారణం వల్లనో ఎరువుల దుకాణం యజమానులు మన రాష్ట్ర



రైతంగానికి ప్రభుత్వం సూచించిన ధరలకు అమ్మకుండా పక్క రాష్ట్రం కర్నాటకకు అధిక ధరలకు విక్రయించి మన రైతులను నట్టేటముంచుతున్నారు. రైతులు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన ఫలితం శూన్యం అధిక ధరల విషయమై రైతులు ప్రశ్నిస్తే మేమిచ్చేది ఇదే ధర కొంటే కొనండి లేద మానుకొండి అని ధబాయిస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు ఇకపై రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తున్న వారి ద్వారా కాంకుండా హెచ్ఎసిప, పిఏసిఎస్ ద్వారా ఎరువుల అమ్మకాలు మొత్తం అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వం సూచించిన ధరలకై రైతులకు ఎరువులు అందేటట్లు చర్యలు తీసుకోవాలని,మన రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు యూరియా డీఏపీ ఎరువుల అక్రమ అమ్మకాలు చేస్తూ రైతులకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్న డీలర్లను గుర్తించి అట్టి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల సత్యనారాయణ, వాకిటి మల్లేష్, చంద్రశేఖర్ గౌడ్, నల్లె నర్సప్ప, సచిన్ భట్,శంకర్,మౌలాలి,కనకరాజ్,రాఘవేంద్ర, సురేష్ కుమార్,మహదేవ్, వడ్డే సురేష్,విద్యాసాగర్, నరసింహ రెడ్డి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలసిన మాగనూర్ అధ్యక్షులు శివరాం రెడ్డి

మాగనూర్ మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి: మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా అధ్యక్షులు శివరాం రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు నారాయణపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు శివరాం రెడ్డిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి



ఒక్కరికి అందేలా కృషి చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పార్టీలను కాదు పేదోడిని చూడాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైలా మాగనూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకుని ప్రతి ఒక్క ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రజలకు చేరేలా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, వాకిటి శ్రీను,రాఘవరెడ్డి,మౌలాలి, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో 99.87% ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

- పూరించిన ఫారాల డిజిటలైజేషన్ ముమ్మరం - అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, జూలై 6 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ యుద్ధప్రాతిపదికన కొనసాగుతోందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ జిల్లాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని గడువులోగా పూర్తి చేయడంతో పాటు, పూరించిన ఫారాలను సేకరించి వేగంగా డిజిటలైజేషన్ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,75,570 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 2,75,214 ఎన్యూమరేషన్ ఫారాలు (99.87 శాతం) బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పూరించిన ఫారాల సేకరణ కొనసాగుతోందని, ఇప్పటివరకు 17,411 దరఖాస్తుల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు




వెల్లడించారు. బీఎల్‌వోలకు సహాయంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా 291 ఫోన్ కాల్స్ అందగా, వాటిలో 222 ఫిర్యాదులకు స్పందించి తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా, ఓటర్లు రెండు కిలోమీటర్ల పరిధిలోనే ఉండేలా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలి

-అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 06 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బిజినపల్లి మండల కేంద్రంలోని జహంగీర్ బీ నివాసానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ అక్కడ బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) శివలీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు ధృవీకరణ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,స్వీకరణ దరఖాస్తుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీసి ప్రతి దశలో నమోదు ప్రక్రియ నిబంధనల ప్రకారం జరుగుతోందా లేదా అనే విషయాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.అనంతరం మండల తహసీల్దార్ మునీరుద్దీన్ మాట్లాడుతూ బిజినపల్లి మండల పరిధిలో మొత్తం 61,545 మంది ఓటర్లు ఉన్నారని,వారందరికీ 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేసామని,ఇప్పటికే ఫారాలను ఓటర్ల ఫారాలు అందజేసి పూర్తిగా నింపించి తిరిగి స్వీకరించాలని,ఫారాల్లో నమోదైన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేసి జాప్యం చేయకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేసి,పూర్తి అవగాహన కల్పించాలని,ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యానికి అవకాశం ఉండకూడదని, ప్రతి అధికారి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గ దర్శకాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రజల





నుంచి తిరిగి స్వీకరించే ప్రక్రియను ప్రారంభించామని,2 వేలకుపైగా ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.మిగిలిన దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని,అనర్హుల పేర్లను నిబంధనలకు అనుగుణంగా తొలగించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఎన్యూమరేషన్ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నేరుగా ఓటర్లతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా పూరించాలి,ఏయే వివరాలను నమోదు చేయాలి,అవసరమైన ధృవ పత్రాలు ఎలా జత చేయాలనే విషయాలను వివరించారు.ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించి,తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని అన్నారు. అనంతరం మండల తహసీల్దార్‌తో సమావేశమైన జిల్లా కలెక్టర్ మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య, ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు,స్వీకరించిన ఫారాల సంఖ్య, ఆన్‌లైన్‌లో నమోదైన భాగస్వామ్యంతోనే ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందుతుందని,అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత సమయంలో బీఎల్ఓలకు అందజేయాలన్నారు. అనంతరం బూత్ అధికారులు నిర్వహిస్తున్న రికార్డులు,ఫారాల పంపిణీ రిజిస్టర్లు,స్వీకరణ వివరాలు,ఆన్‌లైన్ నమోదు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మునీరుద్దీన్, ఎన్నికల విభాగం అధికారులు,మండల స్థాయి సిబ్బంది,బూత్ స్థాయి అధికారులు శివలీల, సంబంధిత శాఖల అధికారులు,బూతు లెవెల్ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

## "ప్రతి ఇంటికి ఒక మొక్క":ఎంపీడీవో సుదర్శన్ పిలుపు

వడ్డేపల్లి జూలై 06(ప్రజా జ్యోతి): ప్రభుత్వ హరితహారం కార్యక్రమంలో భాగంగా వడ్డేపల్లి మండలంలోని వెంకట్రామన్‌నగర్ గ్రామపంచాయతీలో సోమవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుదర్శన్,ఏపీఓ అనిల్‌కుమార్



హాజరయ్యారు.గ్రామ శివారులోని ఆర్డీఎస్ కాలువ కట్ట వెంబడి అధికారులు స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ,భూగర్భ జలాల పెంపు,కాలువ కట్టలకు రక్షణ కల్పించడమే హరితహారం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు."ప్రతి ఇంటికి ఒక మొక్క".."ప్రతి కాలువ కట్టకు పచ్చదనం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యుడు సి.జయరాముడు,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు పాల్గొని సుమారు 70 మొక్కలు నాటారు.అనంతరం ఎంపీడీవో గ్రామ అభివృద్ధి పనులను సమీక్షించి,స్వచ్ఛ భారత్,పల్లె ప్రగతి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్ చేసి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్,

నారాయణపేట ప్రతినిధి జూలై 06 (ప్రజా జ్యోతి) నారాయణపేట: తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని కోస్గి పోలీసులు, నారాయణపేట సీసీఎస్ పోలీసుల సంయుక్త బృందం వేగంగా అరెస్టు చేసి, దొంగిలించిన నగదులో రూ.6,88,500 స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, తెలిపారు. జిల్లాలో ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన నేపథ్యంలో, కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెం.54/2026, సెక్షన్ 331(3), 305 బీఎన్ఎస్ కేసును పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సమాచారంతో వేగంగా ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకునీ పత్రిక సమావేశంలో నిందితుడి వివరాలు ఎస్పీ వెల్లడించారు. నిందితుడు ఏదుల బాబు, తండ్రి చెన్నయ్య, వయస్సు 42 సంవత్సరాలు, లింగయ్యపల్లి గ్రామం, గండీడ్ మండలం, వృత్తిరీత్యా ప్రైవేట్ బస్సు డ్రైవర్ అని తెలిపారు. ఈ రోజు (06.07.2026) కోస్గి లో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితుడి ఇంటి నుంచి రూ.6,88,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మొత్తం దొంగిలించబడిన నగదు రూ.10,00,000 అని తెలిపారు. నిందితుడు 2022 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం 18 ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. కోస్గి, కుల్కచర్ల, మరికల్, మహమ్మదాబాద్, మద్దూర్, నారాయణపేట, వికారాబాద్, దోమా, మహబూబ్‌నగర్ రూరల్, హన్వాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు, అప్పులు, చెడు అలవాట్ల కారణంగా నిందితుడు పగటి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, ఇనుప పరికరాలతో తాళాలు పగులగొట్టి నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు దొంగిలించేవాడని విచారణలో వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం బంగారాన్ని ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకుని, ఆ డబ్బుతో అప్పులు తీర్చడం, కుటుంబ ఖర్చులు నిర్వహించడం, చెడు అలవాట్లకు ఖర్చు చేసేవాడని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, మాట్లాడుతూ... ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలకు నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపించిన వెంటనే వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన కోస్గి సీఐ ఎ. సైదులు, కోస్గి ఎస్ఐ జి. పురుషోత్తం, సీసీఎస్ ఎస్ఐ విజయభాస్కర్, కోస్గి పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీఎస్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పత్రికా సమావేశంలో డిఎస్పి లు నల్లపు లింగయ్య, మహేష్ లు ఉన్నారు.



## సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన నూతన డివిజన్ అధ్యక్షుడు



**హసన్‌పర్తి, జులై 6 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి 66వ డివిజన్ నూతన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గొర్రె కిరణ్‌కుమార్‌ను అభినందిస్తూ, డివిజన్‌కు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారంలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గొర్రె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు హసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను నాయకులు అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పోలీసు శాఖ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. నూతన అధ్యక్షుడిగా పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గొర్రె కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రజాపాలన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట జులై 6 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సిలువేరు కిరణ్ అడ్వకేట్ ని నేడు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కిసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసరి నరేందర్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కీసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య,ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య,కొలువుల స్వామి,గుండు రవిరాజ్,బన్నే గణపతి,గుడికందుల శీను, అపరాధపు సుమలత,అందె వినోద,తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ భూ రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా కందికట్ల రాజయ్య

బుగ్గ మైసయ్య తెలంగాణ రాష్ట్ర భూ రక్షణ సమితి అధ్యక్షుడు





**రాయపర్తి జులై 6 ప్రజా జ్యోతి :** తెలంగాణ భూ రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కందికట్ల రాజయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందజేశారు. రాష్ట్రంలోని అసైన్డ్ భూముల యాజమాన్య హక్కుల సాధన కోసం భూ రక్షణ సమితి అహర్నిశలు కృషి చేస్తుందని ఆ ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూ రక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికట్ల రాజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రాష్ట్ర చైర్మన్ డబ్బేట రమేష్ గారికి, పొలిటి బ్యూరో సభ్యులు సిద్దులు గారికి, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నత్తి కొర్నేల్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని అసైన్డ్ భూముల సాగుదారుల అందరికీ ప్రభుత్వంతో పోరాడి యాజమాన్య హక్కులు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అసైన్డ్ భూమి సాగుదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 06 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి తమ సమస్యల పైన వినతులను సమర్పించే ప్రజలకు నమ్మకం కలిగేల వారి సమస్యలను త్వరితగతిన పరిష్కారించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్హాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్య పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వినతులను పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి అర్జీలను త్వరగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేసిన
# మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట జులై 6 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేయాలనీ బీఎల్‌ఏలకు సూచించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ సోమవారం నాడు 25వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై వార్డు ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాన్ని అందిస్తూ బీఎల్‌ఏలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా పూర్తి చేయడం, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయడం,అవసరమైన సవరణలు చేయడం,ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించడం వంటి అంశాలపై బీఎల్‌ఏలకు సూచనలు చేశారు, అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రతి ఓటరు హక్కు పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ బాధ్యతాయు తంగా విధులు నిర్వహించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కిసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, బీఎల్ఓ చింతల మౌనిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసరి నరేందర్, సిలువేరు కిరణ్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కీసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద, తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకు
# ప్రతి కార్యకర్త కృషి చేయాలి

– డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జూలై 6 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనసంఘ్, వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, భారతదేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నర్సంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత,భారతదేశ అఖండత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని,వారి స్ఫూర్తితో సమాజ సేవకు, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకే కట్టుబడి పనిచేస్తుందని, దేశ సమగ్రత,అభివృద్ధి, ప్రజాసేవే పార్టీ ప్రధాన లక్ష్యాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ,నాయకులు,ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు,బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రోజారాణి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, సీనియర్ నాయకులు కూనమళ్ళ పృద్విరాజ్,దుగ్యాల సమ్మయ్య,పొనుగోటి రవీంద్రచారి, మాజీ ఎంపీటీసీ రాజు,బీజేవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్, అన్వేష్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు, ఆడెపు చంద్రశేఖర్, ముత్యాల శ్రీనివాస్,రాజు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారనికి తక్షణ చర్యలు చేపట్టాలి





– జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 06 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పి తెలిపారు.

## పులి గుజ్జ రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన
# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పులిగుజ్జ రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి మాజీ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు చందు రామ్, బాధ రవి, మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు చెడుపాక సుతారి యాకయ్య, తాళ్లపెల్లి మల్లేష్, నాకీర్త అశోక్, కాయితోజు సాంబయ్య, చెడుపాక వీరాస్వామి, చెడుపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులను సత్కరించిన వాకర్ల సంఘం



**హసన్‌పర్తి, జులై 6 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి వాకర్ల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం, హసన్‌పర్తి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు మాటేటి భాస్కర్‌లకు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. పెద్ద చెరువు కట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘ సభ్యులు శాలువాలు కప్పి వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. వాకర్ల సంఘం అధ్యక్షుడు అరెల్లి వెంకటస్వామి, కార్యదర్శి పరుష సతీశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కోశాధికారి కోడెల మురళి, సభ్యులు దాడి సాంబయ్య, జ్ఞానేశ్వర్, జన్ను రవి, గరిగె వెంకటేశ్వర్లు, కోడెల రాజు, తాళ్లపల్లి మధు, పోలం కుమార్, వెంకన్న, ఎస్‌టి సాంబయ్య, ఎడ్ల సుధాకర్, వెలిగేటి విజేందర్‌రెడ్డి, చీరాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ హసన్‌పర్తి వాకర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సన్మానం చేసిన వాకర్ల సంఘం సభ్యులకు సదానందం, భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముమ్మురంగా సాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ

పలు వార్డుల్లో తనిఖీ చేసిన డిప్యూటీ తహశీల్దార్ అంజలిరెడ్డి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 6 :** భూపాలపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆదేశాల మేరకు సోమవారం రోజున డిప్యూటీ తహశీల్దార్ అంజలిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ బూత్ లెవల్ అధికారులతో మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఏల సమన్వయంతో నిర్వహిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ తనిఖీలో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థలో థర్డ్ పార్టీ ఉద్యోగిదే హవా

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 06 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ఓ థర్డ్ పార్టీ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న అతను ఆ సంస్థ అన్నిట్లో తానే దూరుతూ విధులు నిర్వహించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థలో డిఆర్సి పాయింట్ ఏం ఎల్ ఎస్ పాయింట్ గ్యాస్ గోదాం తదితర వీటిలో ఇతను లేకుండా ఏమి పనులు కావని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. దీనిపై ఉన్నత అధికారులకు ఆధారాలతో లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇచ్చిన ఈ రోజు వరకు చర్యలు తీసుకోక పోవడం ఏంటని ఈ అవినీతిలో ఎందరు బాగా సామ్యులు ఉన్నారో తేల్చాలని షాడో మేనేజర్‌గా వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్యలకు బయపడుతున్నారా అని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని సంస్థకు చెడ్డ పేరు తేవద్దని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

## కత్తి కుమారస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కత్తి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్'ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు గట్టు నర్సింహా చార్యులు, కత్తి రవీందర్, కేమిడి యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో ఉచిత పత్తి విత్తనాల పంపిణీ

మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (ఎంసీపీ) పథకం కింద రైతులకు పత్తి విత్తనాల అందజేత



**తరిగొప్పుల, జూలై 6 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (ఎంసీపీ) -- పత్తి ఉత్పాదకత పెంపు మిషన్ పథకం కింద అర్హులైన రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను అందజేస్తోంది. ఈ మేరకు సోమవారం తరిగొప్పుల రైతు వేదికలో రైతులకు ఉచిత పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జుల రమ రైతులకు పత్తి విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి (ఏఓ) మురళిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) అఖిల మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పత్తి విత్తనాలను ఉచితంగా అందజేస్తోందన్నారు. అర్హులైన రైతులందరూ రైతు వేదికలకు వచ్చి విత్తనాలను పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన విత్తనాలతో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

జడ్పీ సీఈవో రామ్ రెడ్డిని కలిసి కోరిన కొత్తూరు సర్పంచ్ స్వప్న సంతోష్



**రాయపర్తి జులై 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉ జెడ్. పి. సి. ఈ.వో. జి .రామ్ రెడ్డి ని రాయపర్తి మండలం కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ లు కలిసి గ్రామంలోని గత ప్రభుత్వంలో మంజూరైన 34 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. వెంటనే స్పందించి పి. డి సంబంధిత అధికారులను పిలిపించి వీలైనంత తొందరగా ఎంబి రికార్డ్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా దైద రవీందర్ నివాళి

నకిరేకల్, జూలై 6 (ప్రజా జ్యోతి): సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ



ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధన కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులు, ఎంఆర్పీఎస్ నాయకులు మాచర్ల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగాని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, నాగరాజు, వెంకటేష్, పందిరి సతీష్ తదితరులు పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## అందించే ప్రతి పండు.. మానవత్వం పండించిన ఫలమే

తుంగతుర్తి, జూలై 6,(ప్రజా జ్యోతి): సమాజ సేవ పట్ల తనకున్న బాధ్యతను మరోసారి చాటుతూ వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య,జర్నలిస్ట్ కొండగడుపుల ఎల్లయ్య సూర్యాపేట పట్టణంలోని నిరాశ్రయులకు సోమవారం తన వంతు ఉడతాభక్తిగా పండ్లు



పంపిణీ చేశారు. రోడ్లపై, ఆశ్రయం లేక జిల్లా కేంద్రంలోని నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో జీవనం సాగిస్తున్న పలువురు నిరాశ్రయులకు స్వయంగా పండ్లు అందించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు అవసరంలో ఉన్నవారికి చేయూత నివ్వాలని కోరారు. చిన్న సహాయం కూడా ఒకరి జీవితంలో పెద్ద ఆనందాన్ని నింపగలదని అన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, జర్నలిస్ట్ గా వార్తలు అందించడమే కాకుండా సమాజ సేవలోనూ ముందుండటం ఆదర్శనీయమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## గునుగుంట్ల సాయన్న గౌడ్‌కు దైద రవీందర్ ఘన నివాళి

నకిరేకల్, జూలై 6, ప్రజా జ్యోతి: నకిరేకల్ మండలం మండలపురం గ్రామానికి చెందిన తన ఆత్మీయ మిత్రుడు గునుగుంట్ల సాయన్న గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ సోమవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి



తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. సాయన్న గౌడ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్న దైద రవీందర్, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మానవత్వంతో ముందుకు రండి – ఒక ప్రాణాన్ని కాపాడండి

నాంపల్లి, జులై, 06 (ప్రజా జ్యోతి): మన గిరిచోటు మండలంలోని పులికుంట్ల గ్రామానికి చెందిన యువకుడు ప్రస్తుతం ఓమ్ని హాస్పిటల్, ఎల్‌బీ నగర్, హైదరాబాద్లో గుండె సంబంధిత సమస్యలతో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు.వైద్య చికిత్సకు భారీ ఖర్చులు అవుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్లిష్ట సమయంలో మీ చిన్న సహాయం కూడా వారికి ఎంతో పెద్ద అండగా నిలుస్తుంది. మన చేతి సహాయం... ఒక కుటుంబానికి ఆశ, ఒక ప్రాణానికి జీవం.దాతలు ఎవరైనా మీకు చేతనైనంత ఆర్థిక సహాయం చేయాలని కోరారు. గూగుల్ పే, ఫోన్ పే



# జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలి

**తహసీల్దార్‌కు టియూడబ్ల్యూజె - ఐజెయూ వినతి**

**నెల రోజులు గడిచినా సర్క్యులర్ జారీ చేయకపోవడంపై ఆగ్రహం**

**సర్క్యులర్ వచ్చే వరకు దశలవారీ ఆందోళనలు**

మర్రిగూడ, జూలై 06(ప్రజా జ్యోతి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల రూపంలో 50 శాతం రాయితీ కల్పించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు.యూనియన్ మండల అధ్యక్షులు ఆకుల రఘుమయ్య నేతృత్వంలో జర్నలిస్టులు తహసీల్దార్‌ను కలిసి క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న ఆర్థిక




ఇబ్బందులను వివరించారు.

**నిర్లక్ష్యం వీడాలి.. సర్క్యులర్ జారీ చేయాలి:** రాత్రింబగళ్లు ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సమాజ హితం కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గత నెల 5వ తేదీనే నల్లగొండ డీఈఓ, డీఆర్ఓ తరపున కలెక్టర్ కి ఈ విషయమై వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు సర్క్యులర్ జారీ చేయకపోవడంపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఇప్పటికే ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేసినందున, నల్గొండ జిల్లాలో కూడా తక్షణమే దీనిపై ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వినతిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ కుక్కడాపు ముత్యాలు గౌడ్‌తో పాటు జర్నలిస్టులు ముద్దం శ్రీనివాస్, కుక్కల వెంకటేష్, కొంపల్లి నాగరాజు, ఆంజనేయులు, లింగస్వామి, లపంగి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని నకిరేకల్లో రాస్తారోకో... ఎంఈఓ కు వినతి పత్రం అందజేత

### కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్

నకిరేకల్, జులై 6, ప్రజా జ్యోతి: నకిరేకల్ మెయిన్ సెంటర్లో టియుడబ్ల్యుజే(ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టులు రాస్తారోకో చేశారు. అనంతరం




నకిరేకల్ ఎంఈఓ నాగయ్యకు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు పిల్లలకు పాఠశాల ఫీజు రాయితీ విషయంలో నల్లగొండ జిల్లా డిఇఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు రేపాల సతీష్ జిల్లా నాయకులు కందగట్ల శ్రీధర్ డిమాండ్ చేశారు. గత సంవత్సరం నల్లగొండ డిఇఓ ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేశారని ఇప్పుడు ఇవ్వడానికి సమస్య ఏమిటని వారు ప్రశ్నించారు. తెలంగాణ అన్ని జిల్లాల్లో కూడా సర్కులర్లు జారీ చేశారని నల్గొండలో మాత్రం జర్నలిస్టులపై నిర్లక్ష్యం వహిస్తూ చిన్నచూపు చూస్తున్నారని వారు తెలిపారు. సర్కులర్ జారీ చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ముకాసే విధంగా డీఈవో వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. వెంటనే సర్కులర్ జారీ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నకిరేకల్ నియోజకవర్గం నాయకులు అలుగుబెల్లి శ్రీనివాస రెడ్డి, రేపాల రంగనాథ్, నకిరేకల్ మండల అధ్యక్షులు బెల్లి సాయి ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్ర చారి, ఉపాధ్యక్షులు మోహన్, నాయకులు భూమిరెడ్డి నాగార్జున్ రెడ్డి, మరాటి నరసింహ వాన రాసినారాయణ, గోపి సైదులు, నాగరాజు,చందు,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల విద్యలో ఫీజు రాయితీ కల్పించాలి

నాంపల్లి, జులై,06(ప్రజా జ్యోతి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల రూపంలో 50 శాతం రాయితీ కల్పించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి డిప్యూటీ తహసీల్దార్ వెంకన్న కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి ఊరుపాక వెంకటయ్య మాట్లాడుతూ రాత్రింబగళ్లు ప్రజల



సమస్యల పరిష్కారం కోసం, సమాజ హితం కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గత నెల 5న నల్లగొండ డీఈఓ, డీఆర్ఓ తరపున కలెక్టర్ చంద్రశేఖర్ కి ఇట్టి విషయమై వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు సర్క్యులర్ జారీ చేయకపోవడంపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఇప్పటికే ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేసినందున, నల్గొండ జిల్లాలో కూడా తక్షణమే దీనిపై ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వినతిపై డిప్యూటీ తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు రవీందర్ గాదెపాక, కటకం సైదులు, దామెర ఉత్తరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నాంపల్లి, జులై ,06(ప్రజా జ్యోతి): మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలని సిపిఐ(ఎం) బృందం విచ్చేసి, విద్యార్థులను, ఉపాధ్యాయులని అడిగి సమస్యలు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయలేదన్నారు. ఉన్నత పాఠశాలలో బాయ్స్ టాయిలెట్స్ పైపులైను పగిలి బయట నుండి వృధా నీరు చేరి దుర్భర వాసన వస్తున్న గ్రామ పంచాయతీ అధికారికి చెప్పిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని, వర్షాకాలం కారణంగా నీరు ఎక్కువై మలమూత్రాలు చేరి భరించలేని దుర్వాసన వస్తుందని వారన్నారు.

ఉపాధ్యాయులు 22 మంది ఉన్న విద్యార్థిని విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డిజిటల్ క్లాస్ ఉన్న మరియు డిజిటల్ రూమ్ ఉన్న విద్యార్థులు కంప్యూటర్లు ఉన్నాయి కానీ కోచింగ్ ఇచ్చే టీచర్ లేరు కంప్యూటర్లు ఉపయోగం లేకుండా ఉన్నాయి అని అన్నారు క్లాస్ రూముల వెనకాల చెట్లు విపరీతంగా చెత్తాచెదారం ఉందని స్కూల్ మొత్తం పరిశుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు కోతుల బెడద తీర్చాలని ఆయన



తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాలల సందర్శించి సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలని తెలిపారు. స్కూల్ వెనుక భాగంలో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మరింత బలోపేతం చేసి పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని వారు కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న బడుల్లో మౌలిక వసతులపై నిర్లక్ష్యం చేస్తే ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, పెరుమళ్ళ రాజు, వెంకటయ్య, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు.. నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు

మునగాల జులై 06 ప్రజా జ్యోతి : మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గత ఐదు సంవత్సరాలుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతం మరియు గెలుపు కోసం విశేష కృషి చేసిన కొప్పుల జైపాల్ రెడ్డి ని సోమవారం కలకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు పనస శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నిస్వార్థపరుడు, స్నేహశీలి కాసర్ల కోటయ్య ని కూడా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యలక నరేందర్ రెడ్డి, కలకోవ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు



పనస శంకర్, కలకోవ గ్రామ బీఎల్ఏలు దొంగరి అప్పారావు, చిర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు పనస అంజయ్య, పనస సింహనాద్రి, మహిళా సంఘం నాయకులు గుండు భద్రమ్మ, పనస లక్ష్మి , రాచకొండ సైదమ్మ, మునగాల మండల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఇదారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# నేటి ప్రజావాణికి 76 దరఖాస్తులు

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ జూలై 06(ప్రజాజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్



తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా,నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు,డీపీఓ 5 మున్సిపాలిటీ 5,డిడబ్ల్యుఓ 4 మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డిఆర్ఓ ప్రేమ్ రాజు,జడ్ పిసిఇఓ శిరీష డీపీఓ యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ,పిడి హౌసింగ్ సిద్దార్థ్,డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి,సిపిఓ కిషన్ డిఇఓ అశోక్,సంక్షేమ అధికారులు నరసింహారావు,దయానంద రాణి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పసునూరులో జలజీవన్ మిషన్ మహోత్సవ వేడుకలు

నాంపల్లి, జులై, 06 (ప్రజాజ్యోతి): మండలంలోని పసునూరులో జలజీవన్ మిషన్ మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కోలాయి ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించడమే



జలజీవన్ మిషన్ పథకం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. నీటిని వృధా చేయరాదని అన్నారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భజలాలను పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి , వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్ గారి 40వ

## వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ చంద్రశేఖర్

**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని పస్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా॥బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజం లోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ, ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, జహీరాబాద్ మండల అధ్యక్షులు హుగ్గేల్లి రాములు, మొగుడంపల్లి మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, నియోజక వర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



అస్మా తబస్సుమ్, కౌన్సిలర్ మహేష్ కుమార్, ఏ.యం.సి డైరెక్టర్ శేఖర్, సర్పంచులు రాజ్ కుమార్, శివరాజ్, కాంగ్రెస్ నాయకులు నాయిమ్, జైరాజ్, శాంసన్, చిన్నా, మోహన్, గౌస్, జనార్ధన్, సాయిలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని డా॥బాబు జగ్జీవన్ రామ్ గారికి ఘన నివాళులుఅర్పించారు.

### ప్రజావాణి ఫిర్యాదుల

## పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 6:--**ప్రజావాణి కార్యక్రమంలో అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించడానికి చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను అందజేసి తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ





ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 66 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్‌లో 35, సంగారెడ్డి డివిజన్‌లో 13, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 6, జహీరాబాద్ డివిజన్‌లో 12 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రస్తాన్ గేటు వద్ద కష్టాలకు ఇక చెక్?

● క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రజాప్రతినిధులు ● శాశ్వత పరిష్కారంపై హామీ

**అందోలు, (ప్రజాజ్యోతి):** అందోలు-జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ముస్లిం ఖబ్రస్తాన్ ప్రధాన ద్వారం వద్ద వర్షం పడిన ప్రతిసారీ నీరు నిలిచి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యపై సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబాలు, స్థానికులు బురద, నీటి నిల్వల మధ్య ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీను, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఖబ్రస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ జీషాన్, ఖాలిద్ సోహెల్, ఇతర సభ్యులు కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయబోమని,






ముఖ్యంగా ఖబ్రస్తాన్ వంటి సున్నితమైన ప్రదేశాలకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా త్వరితగతిన శాశ్వత పరిష్కారం అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ ౘ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు నరేందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వ విప్‌లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వారు ప్రభుత్వ విప్‌లుగా



విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ కంగ్టి మండల్ ఇన్‌చార్జ్‌గా పట్నం మాణిక్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 6:** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అసెంబ్లీ పరిధిలోని కంగ్టి మండల్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన పట్నం మాణిక్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెనవాడే సంగప్ప, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కంగ్టి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తమకు ఆశీస్సులు, సహకారం అందించాలని కోరారు.



## మహిళా సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై ఫోకస్

● మంత్రి దామోదర్ రాజనర్సింహతో మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి మయూరి సింగ్ భేటీ

**అందోలు, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో మరింత ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మహిళా కాంగ్రెస్ కార్యాచరణను వేగవంతం చేయనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మయూరి సింగ్ హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం చేపట్టిన కార్యక్రమాల అమలు, వాటిని ప్రజలకు చేరవేసే విధానాలపై చర్చించారు. ముఖ్యంగా వైద్య, ఆరోగ్య రంగంలో మహిళలకు అందుతున్న సేవలు, నర్సింగ్ అధికారుల నియామకాలు, వైద్య విద్యలో



అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతికి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మయూరి సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై మహిళల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి వాటి ప్రయోజనాలు చేరేలా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణలో మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కోసం కూడా విస్తృత స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత కార్యాచరణ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆపన్నులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

● 11మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ● రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్ధం ఉజ్వల్‌రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోని ఆయన నివాసంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11మంది లబ్ధిదారులకు మాజీ టీజీఐడీసీ చైర్మన్ తన్వీర్‌తో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్య



సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసి అనేక వ్యాధులకు ఉచిత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఈ పథకం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యునూస్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, జహంగీర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, రాంచందర్, అశ్విన్ పాటిల్, సునీల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జోగిపేట చేనేత సంఘంలో యువతరానికి పట్టం..?

● ఏకగ్రీవమైన పాలకవర్గం ● నేడు అధ్యక్ష ఎన్నికపై ఉత్కంఠ

**అందోలు, (ప్రజాజ్యోతి):** జోగిపేట హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 10న జరగాల్సిన పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో పోటీ అవసరం లేకుండా పోయింది. అయితే ఇప్పుడు అందరి దృష్టి మంగళవారం జరగనున్న అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా అధ్యక్ష పదవి కోసం యువ నాయకుల మధ్య పోటీ నెలకొనడం చేనేత వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం 13 నామినేషన్లు దాఖలుకాగా, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 9 మంది మాత్రమే బరిలో మిగిలారు. దీంతో ఎన్నికల అధికారి విజారత్ అలీ వారిని ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లుగా ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో అనంత్ రాజ్ పద్మ, కోట కుమారస్వామి, గొంగ కిష్టయ్య, చిట్యాల మధు, తాటికొండ వెంకటేశం, పడిగె సత్యనారాయణ, మెట్టు రమేష్‌తో పాటు మహిళా కేటగిరీలో బందారు లక్ష్మి, మంత్రి ఇందిరా ఉన్నారు. గుజ్జరి రవి, పుల్లం శ్రీనివాస్, పద్మ సుధీర్, గొంటాల రాణి తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.

**అధ్యక్ష పదవిపై ఆసక్తికర పోటీ**

పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసినప్పటికీ అధ్యక్ష పదవి కోసం తాటికొండ వెంకటేశం, మెట్టు రమేష్, చిట్యాల మధు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురూ చేనేత కుటుంబాల నుంచి ఎదిగిన యువ నాయకులే కావడం విశేషం. సంఘంలో కొత్త



నాయకత్వానికి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం సభ్యుల్లో వ్యక్తమవుతుండగా, యువతకు బాధ్యతలు అప్పగించాలనే చర్చ జోరుగా సాగుతోంది.

**మార్పు వైపు చేనేత సంఘం..?**

ఎన్నో ఏళ్లుగా సంఘంలో అనుభవజ్ఞుల ఆధిపత్యం కొనసాగిన నేపథ్యంలో ఈసారి యువ నాయకత్వం ముందుకు రావడం చేనేత కార్మికుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. కొత్త పాలకవర్గం సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. మంగళవారం జరిగే కార్యవర్గ ఎన్నికతో జోగిపేట చేనేత సహకార సంఘానికి కొత్త సారథ్యం ఎవరు వహిస్తారన్నది తేలనుంది. అధ్యక్ష పదవితో పాటు ఉపాధ్యక్షుడు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి పదవులు ఎవరికి దక్కనున్నాయన్న అంశం ప్రస్తుతం చేనేత వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ధర్మరక్షణ అందరి బాధ్యత..!

**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం: జగద్గురు ఆదిశంకరాచార్యుల ఆధ్యాత్మిక సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంపై చైతన్యం కల్పించేందుకు నిర్వహిస్తున్న "ఆదిశంకరాచార్య వైభవం" రథయాత్ర సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. ఈ రథయాత్రను ఈ ఏడాది ఏప్రిల్ 21న హైదరాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పీఠాధిపతుల సమక్షంలో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర సహా దేశంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడ మే యాత్రప్రధాన ఉద్దేశం. బర్దిపూర్ చేరుకున్న రథయాత్రకు గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం



పలికారు. అనంతరం ఆదిశంకరా చార్యుల విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించి, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహామండ లేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరా నందగిరి స్వామి మాట్లాడుతూ, ధర్మరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆదిశంక రాచార్యుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.

### బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా

## నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం

**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్)** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత 'బాబు జగ్జీవన్ రామ్' గారి వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ సమాజంలో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం, వారి అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త అని ఆయన జీవితాంతం మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, యం.మల్లేశం, హసన్ పర్వానా, చెంగల్ జైపాల్, జైరాజ్, అబ్రహం మాదిగ, ధన్ రాజ్, ఉల్లాసం, చిన్న,



మోహన్, నిర్మల్, మైకేల్, పవన్ రాథోడ్, కె.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### హత్నూరలో రోడ్డుపై

## గుంతలు పూడ్చివేత

● హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**హత్నూర 7 జూలై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని కాసాల గ్రామంలో గుంతల మయమైన రోడ్డును గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను సిమెంట్ తో సోమవారం పూడ్చి వేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వార్డు సభ్యులు పాముల అనిత భాస్కర్, కోర ప్రమీలరామచందర్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య ఆధ్వర్యంలో దౌల్తాబాద్ నుండి కాసాల వెళ్లి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేశారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

● మండల వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయుల సమావేశం
● మండల విద్యాధికారి గజ్జల కనకరాజు

దౌల్తాబాద్, జూలై 06 ( ప్రజా జ్యోతి) విద్యార్థుల సమగ్ర సమాచారం ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఉంచాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయులకు దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమావేశం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సమగ్ర సమాచారం ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు .నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన





నిర్వహణ హాజరు అపార్, ఆధార్ స్టేటస్ సంబంధించిన వివరాలు, విద్యార్థుల ఉపాధ్యాయుల యొక్క గుర్తింపు హాజరు 100% తప్పకుండా నమోదు కావాలని సూచించారు .తరగతి గది నిర్వహణ సమయంలో చరవాణి వాడకూడదని అన్నారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని విద్యార్థుల యొక్క ప్రవేశాలు పెంచాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, షకీల్, మండల వనరుల కేంద్రం సిబ్బంది శేఖర్, పెంటయ్య ,మల్లేశం ,సిఆర్పిలు రాజు, చంద్రమౌళి ,కుమార్ ,నగేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి పేద కుటుంబానికి

## సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం

సిద్దిపేట అర్బన్, జులై 06, (ప్రజాజ్యోతి): ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ





ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటిని ప్రారంభించారు. గ్రామానికి చెందిన గంధమల్ల భూలక్ష్మి--నర్సింహులు దంపతులకు మంజూరైన నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజన్న, సతీష్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, సర్పంచ్ నరేష్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో రైతులు ఆదాయం పెంచుకోవాలి

సిద్దిపేట రూరల్, జులై 06, (ప్రజాజ్యోతి): రైతులు వరి సాగుకే పరిమితం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ సూచించారు.సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు రైతు వేదికలో సోమవారం సబ్సిడీపై ప్రత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, గ్రామ సర్పంచ్ లత రైతులకు విత్తనాలను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ మాట్లాడుతూ పంటల వైవిధ్యంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని లాభదాయకమైన పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.గ్రామ సర్పంచ్ లత మాట్లాడుతూ, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను అనుసరించి నాణ్యమైన విత్తనాలు,




సమతుల్య ఎరువుల వినియోగం, సమయానుకూల పంట సంరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, రాములు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఐరెనీ అంజిరెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మాత్మ జ్యోతిబాపూలే

## గురుకుల బాలికల పాఠశాలను తరలించదు

● జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి
వినతిపత్రాన్ని అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి



దౌల్తాబాద్, జూలై 06 (ప్రజా జ్యోతి) మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను తరలించొద్దని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతి పత్రాన్ని అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి. సోమవారం సిద్దిపేట



జిల్లా పర్యటనలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని షేర్ పల్లి బందారం మొండి చింత వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాలను తరలిస్తున్నట్లు సమాచారం మేరకు సోమవారం జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి, జిల్లా కలెక్టర్ హైమావతికి వినతిపత్రాన్ని అందజేశామన్నారు. వారు స్పందిస్తూ పాఠశాలను మార్చే ప్రక్రియ లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ కు మహాత్మ జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలను తరలించొద్దని తెలిపారు .జిల్లా ఇన్చార్జి మంత్రి కి, కలెక్టర్ హైమావతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి , తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సవరణలో బీజేపీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలి

● ఎంపీ రఘునందన్ రావు

సిద్ధిపేట అర్బన్, జులై 06, (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేటలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్లో బూత్ లెవల్ ఏజెంట్లు చురుకుగా పనిచేసేలా పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు





తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని రఘునందన్ రావు హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి అత్యధిక స్థానాలు సాధించే లక్ష్యంతో ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమనే విశ్వాసాన్ని ఎంపీ వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో విశ్వాసం తగ్గిందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు విద్యాసాగర్, చింత సంతోష్, అంబటి బాలేష్ గౌడ్, తుంగ కనకయ్య, విభీషణ్ రెడ్డి, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసిన

## సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి

దౌల్తాబాద్, జూలై 06 ( ప్రజా జ్యోతి) నూతనంగా ఎంపికైన అధ్యక్షులకు నియమక పత్రాలను అందజేసిన సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు అంక్షారెడ్డి . దౌల్తాబాద్ మండలానికి కీలక పదవులను నియమించినందుకు శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం ఇటీవల ప్రకటించిన కీలక నియామకాల నేపథ్యంలో నూతనంగా ఎంపికైన దుబ్బాక నియోజకవర్గ నాయకులకు జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పడాల రాములుకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా, గణేష్ పంచమికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జనగామ మల్లారెడ్డికి దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూంకుంట ఆంక్షారెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి





కాంగ్రెస్ అధిష్ఠానం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తూ, ప్రతి కార్యకర్తను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

● రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్

ములుగు, జూలై 6 (ప్రజా జ్యోతి) ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేకుల పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన ములుగు లోని కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జ్యోతి వెలిగించి జిల్లాలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా కాగితాలను లబ్ధిదారులకు మంత్రుల చేత మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి చిరకాల కోరిక అయినా సొంత ఇల్లు కలను విడతల వారీగా నెరవేరుస్తున్నట్లు వారు తెలిపారు.ప్రభుత్వం







ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గృహ జ్యోతి లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు.అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా నాలుగు విడుతలైన నిధులు మంజూరు చేసి నిరుపేదలకు సొంత ఇల్లు కాలనీ నెరవేరుస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పేదవారి కళ్ళల్లో సంతోషాన్ని చూస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఇసుక యాప్ పెట్టి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికి 50,000 ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేశామని,రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచుతున్నట్లు,త్వరలోనే కొత్త పింఛన్లు కూడా మంజూరు ఇవ్వనున్నట్లు మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్,ఎస్సీ ఎస్టీ,కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్ర,గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ,అధికారులు పాల్గొన్నారు.





### వీరారెడ్డిపల్లిలో మెదక్ డిస్ట్రిక్ట్

## కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ప్రారంభం



మిరుదొడ్డి, జూలై 6, (ప్రజా జ్యోతి): అక్బర్పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో మెదక్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని సోమవారం వ్యవసాయ అధికారి సత్య అన్వేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించి రైతులకు అందుబాటులో ఉండే సేవలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయానికి అవసరమైన ఇతర ఇన్పుట్లను సకాలంలో అందించేందుకు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా సొసైటీల ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు పొందే అవకాశముంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను పాటించాలని, పంటల దిగుబడి పెంచుకునేందుకు శాస్త్రీయ విధానాలను అనుసరించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల బలోపేతం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ మల్లన్న ట్రేడర్స్ యాదగిరి, ఉప సర్పంచ్ రంగన్న, కనకరాజు, లింగాల దొడ్డరెడ్డి, రెడ్డిపల్లి రాంరెడ్డి, జంగం రాజు, గొల్ల రాజు, జంగం వెంకట్, మైసిగళ్ల బాలమల్లు, ప్రభాకర్, దమ్ము కుమార్తో పాటు గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సులోనే నార్మల్ డెలివరీ



మిరుదొడ్డి, జులై 6, (ప్రజాజ్యోతి ): భూంపల్లి గ్రామానికి చెందిన శ్రీగాధ దీపిక(25)కు సోమవారం నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. భూంపల్లి నుండి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్సులో తీసుకెళుతుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్సులోనే ప్రసవం జరిగింది. అంబులెన్సు సిబ్బంది నాగరాజు అప్రమత్తంగా వ్యవహరించి అంబులెన్సులోనే నార్మల్ డెలివరీ చేశారు. ఆడబిడ్డ జన్మించింది. వెంటనే తల్లీబిడ్డ ఇద్దరికీ ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. 108 సేవలో నాగరాజు, పైలట్ ప్రభాకర్ విధుల్లో ఉన్నారు. సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజావాణిలో 152 ఫిర్యాదులు స్వీకరణ

### త్వరిత పరిష్కారానికి కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 6 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన మొత్తం 152 దరఖాస్తులను సమర్పించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రజల నుండి వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి వినతిని జాగ్రత్తగా పరిశీలించి అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, జెడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్ఓ స్వర్ణలతతో పాటు జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం : జంపన ప్రతాప్

### నక్కలపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహణ





**బోయిన్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :** న్యూ బోయినపల్లి నక్కలపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, అంటరానితన నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం విశేషంగా కృషి చేశారని అన్నారు. దళితుల హక్కులు, ముఖ్యంగా ఓటు హక్కు పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారామ్ యాదగిరి, ముకేశ్ యాదవ్, పరమేష్, వరప్రసాద్, నేతానాథ్ సాయి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి



**చేవెళ్ల, జూలై 6 (ప్రజా జ్యోతి) :** సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం చేవెళ్లలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశాభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సామాజిక సమానత్వం, విద్య, ప్రజాసేవ, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, బీజేఆర్ యూత్ అధ్యక్షుడు కొజ్జంకి యాదయ్య, నాయకులు గిరిధర్ రెడ్డి, కవ్వాడి రాజావర్ధన్ రెడ్డి, పీసరి దామోదర్ రెడ్డి, బుర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 35 ఏళ్ల తర్వాత గురు–శిష్యుల పునర్మిళనం








- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డా.ఆనంద్
- జ్ఞాపకాల సందడి చేసిన ధారూర్ జెడ్పీహెచ్ఎస్

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 06(ప్రజా జ్యోతి) :** చిన్ననాటి అనుబంధాలు జీవితాంతం మిగిలే మధుర జ్ఞాపకాలుగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ధారూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1990–91 విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు 35 సంవత్సరాల అనంతరం పునర్మిళనం నిర్వహించుకుని, పాత అనుబంధాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తూ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. బాల్యంలోని మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థి దశలో జరిగిన అనుభవాలను పరస్పరం పంచుకుని ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించారు. సమ్మేళన ప్రాంగణం స్నేహస్ఫూర్తి, ఆనందభావాలతో కళకళలాడింది. ఈ పునర్మిళన కార్యక్రమం గురు–శిష్య సంబంధాల ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పింది. పాల్గొన్న వారందరికీ ఈ వేడుక చిరస్మరణీయంగా నిలిచింది. కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయుడు రామ్ రెడ్డి, పి.ఇ.టి దాసు, మల్లారెడ్డి, అనిత మేడం తదితర ఉపాధ్యాయులు హాజరై, విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువుల సేవలను స్మరించుకుని, తమ జీవిత వికాసంలో వారి పాత్రను ప్రశంసించారు.

### కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కంపల్లి గ్రామంలో

## ఆషాఢం సందర్భంగా మహిళలతో ఘనంగా "గోరింటాకు సంబరాలు" కార్యక్రమం





**యాలాల్ జులై 7 ప్రజాజ్యోతి :** ఆషాఢ మాసాన్ని పురస్కరిం చుకుని తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం అక్కంపల్లి గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల కోసం "ఆషాఢం గోరింటాకు సంబరాలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హిం చుతున్నాం అని ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలందరూ ఒకే వేదికపై చేరి గోరింటాకు నూరడం, ఒకరికొకరు గోరింటాకు పెట్టుకోవడం,సంప్రదాయ జానపద పాటలు పాడడం, ఆటలు ఆడడం,పరస్పరం ఆత్మీయంగా కలుసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఎలాంటి తార,తమ్యాలు లేకుండా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి కూర్చొని ఆనందాన్ని పంచుకోవడం ఈ కార్యక్రమం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామీణ సంస్కృతిని కాపాడుతూ మహిళల్లో ఐక్యత, ఆత్మీయత, సామాజిక బంధాలను మరింత బలోపేతం చేయడమే ఫౌండేషన్ సంకల్పమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటేలా హాజరయ్యారని కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అక్కంపల్లి సర్పంచ్ ర్యాలపేట లక్ష్మిరాములు మాజీ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, దిలీప్ కుమార్, క్రాంతి ప్రకాశ్ గౌడ్,విజయ్,అనిల్ కుమార్ గౌడ్, జగదీష్, నవీన్ గౌడ్ నందకుమార్,పండు కమలమ్మ, బాబు పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ మండలం పాలమాకుల,కాచారం, చౌదరి గూడలో 7.50 కోట్ల నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి) :** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాలమాకుల,కాచారం, చౌదరి గూడలో 7.50 కోట్ల నిధులతో సిసి రోడ్లకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లను బలోపేతం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అభివృద్ధి పనుల కొరకు ఎన్ని నిధులైన ప్రభుత్వంతో చర్చించి తీసుకువస్తానన్నారు.నియోజకవర్గంలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచలుగా పూర్తిచేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, కాచారం సర్పంచ్ రామ్ గోపాల్, చౌదర్ గూడ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం, శంషాబాద్ ఎంపీడీవో మున్ని, ఎంపీఓ రమేష్ గౌడ్,మాజీ జడ్పిటిసి నీరటి తన్వీరాజ్,నాయకులు నీరటి రాజు, యాదగిరి రెడ్డి, దండు ఇస్తారి,రమేష్ యాదవ్,దర్గ సత్తయ్య,గుడాల కృష్ణ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్,బిక్షపతి, శివాజీ, శ్రీనివాస్,ప్రభాకర్ యాదవ్,నీళ్ళ శ్రీధర్ గౌడ్,జుర్కి రమేష్,నీరటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల 18 ఆవిర్భావ దినోత్సవ సభ ఘనంగా నిర్వహణ





**ఉప్పల్, జులై 6,(ప్రజాజ్యోతి) :** మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో హాల్ –1లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న హమాలీకార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి ప్రజలకు అవసరమైన సరుకుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి క్యమ మల్లేశం మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్‌టియు నాయకులు రాము బాబు యాదవ్,హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

### ముద్దం నర్సింహ యాదవ్ ఆదేశాలతో ఎస్సీ బస్తీలో

## ప్రజలకు ఇబ్బందిగా ఉన్న షెల్ట్ తొలగింపు

- డ్రైనేజీ సమస్యలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన
- శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచన

**బోయిన్ పల్లి,జూలై 6.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆదేశాల మేరకు హస్మత్‌పేట్ ఎస్సీ బస్తీలో ప్రజలకు ఇబ్బందిగా మారిన షెల్ట్‌ను ఆయన స్వంత ఖర్చుతో తొలగించారు. స్థానికుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి ఈ చర్యలు చేపట్టడం పట్ల బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎంఎంసీ డీజీఎం కృష్ణమాచార్యులు, ఏఈ నవీన్‌తో కలిసి స్థానిక నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, రాజు తదితరులతో కలిసి ఆ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ముద్దం నర్సింహ యాదవ్ సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం తన బాధ్యత అని, ప్రతి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన ముద్దం నర్సింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





## నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

### మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**బషీరాబాద్ జూలై 6 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్యుల సలహాలు అందించినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఉచిత వైద్య సేవలు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7845878432, 9789645361.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి : ఎమ్మెల్యే శ్రీగణేష్

### వర్ధంతి సందర్భంగా పికెట్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి



**బోయిన్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాత, నిరుపేదలు మరియు వెను కబడిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, దేశ రాజకీయాలు, సామాజిక సేవా రంగాల్లో బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు.కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ నిర్వహించిన బాధ్యతలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.బాబూ జగ్జీవన్ రామ్ జీవితం, ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.

## ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో యోగ కేంద్రం ప్రారంభం



**బోయిన్ పల్లి, జూలై 6 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన యోగ కేంద్రంలో సోమవారం యోగ సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దం నరసింహ యాదవ్ స్వయంగా పాల్గొని యోగాసనాలు చేశారు. ప్రముఖ యోగా గురువు మల్లికార్జున గురూజీ ఆధ్వర్యంలో జరిగిన యోగ శిక్షణలో యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవడానికి ప్రతిరోజూ యోగ సాధన చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతో అవసరమని అన్నారు. మంగళవారం నుండి ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకు ఈ యోగ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధులు సహా ప్రతి ఒక్కరూ ఈ ఉచిత యోగ శిక్షణలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఆయన ఆహ్వానించారు.

# ప్రజావాణి' దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

కరీంనగర్ బ్యూరో, జులై 6 (ప్రజాజ్యోతి )
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యమిచ్చి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్



చిత్రా మిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 169 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలి కకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, జులై 06, ప్రజా జ్యోతి
మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యకల రాజేశం తండ్రి ఐలయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మండల నాయకులతో కలసి వారి నివాసానికి వెళ్లి బాధిత



కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ముంజంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఇటీవలే మృతి చెందగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి నివాసానికి వెళ్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, శానబండ సర్పంచ్ భాస్కర్, పడిధం వెంకటేష్,ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మెరుగు జానీ,ఉప్పు రాజయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోని చేరుతున్న విద్యార్థులు

సర్పంచ్ చే కోటి మహేష్

గంభీరావుపేట జూలై 6 ( ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలపై గ్రామ ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పలువురు విద్యార్థులు తమ తల్లిదండ్రుల స్వచ్ఛంద నిర్ణయంతో మన ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఎంతో ఆనంద



దాయకమైన విషయం. అని గ్రామ సర్పంచ్ చేకూరి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇది మన ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్య, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి, మెరుగైన విద్యా వాతావరణం, ప్రభుత్వ సౌకర్యాలపై ప్రజలకు ఏర్పడిన నమ్మకానికి ప్రతీక. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకుని తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా మరికొందరు తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న ఉత్తమ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్యామ్ప్రసాద్, ముఖర్జీజయంతి, సందర్భంగా నివాళులు అర్పించిన, బీజేపీనాయకులు. బుర్ర.శేఖర్

వేములవాడ,జులై,6:ప్రజాజ్యోతి.
వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద



వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్ ,మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మణ్ సీనియర్ నాయకులు సురూవు వెంకట్ ,రేగుల పరుశురాం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ఎరు గోక్కుల రమేష్, తిప్పర వేణి రాజు మండల కార్యదర్శి సంజీవరెడ్డి నాయకులు పల్లెబోయిన శేఖర్, పెరంగని మల్లేశం ,పోచంపల్లి భాను, కంసాని రాము ,చింతకుంట నరసయ్య దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు: బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

బీర్పూర్, జూలై 6 (ప్రజా జ్యోతి): జగిత్యాల ప్రాంత అభివృద్ధి ప్రదాత, జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను బీర్పూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ ఘనమైన వేడుకల్లో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాళ రాంచందర్ రావు, కోల్వాయి పాక్స్ చైర్మన్ పోల్సాని నవీన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండల సర్పంచులు ఎలమట్ల హరీష్, ఎడ్ల సృజన– సుశీన్, శ్రీలత – రాజు కుమార్, రంగు లక్ష్మణ్, కొనపెల్లి శేఖర్, చల్ల వినోద – లక్ష్మణ్, చిక్రం మారుతి, బనుక సతీష్, బోడ సాగర్, మసీద్ తిరుపతి, మాజీ సర్పంచులు అజ్మీర ప్రభాకర్, చుంచు నరేందర్, శీలం లింగన్న పాల్గొనగా, ముఖ్య నాయకులు ఆడేపు రవి కుమార్, ఉప సర్పంచ్ ఎనగంటి జితేందర్, మైదాం గంగారాజం, సంకుటాల





జలపతి, చెటిపెల్లి సత్యనారాయణ, బోడ నరేష్, నారపాక అనిల్, పూడూరు గంగరవి, మామిడిపెల్లి రవిచంద్ర, నూర వినోద్, మామిడిపెల్లి రంజిత్, బూస సత్తన్న, పూడూరు మహేష్, అల్లె శ్రీధర్ తదితరులతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మామిడి సాగులో శాస్త్రీయ విధానాలు పాటించి అధిక ఆదాయం పొందాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపెల్లి జులై 06 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మామిడి వర్క్షాప్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మామిడి సాగులో ఎదురవుతున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు ఆధునిక సాగు విధానాలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు
వర్క్షాప్లో ఉద్యాన శాఖ నిపుణులు నాణ్యమైన మొక్కల ఎంపిక శాస్త్రీయ పద్ధతుల్లో తోటల ఏర్పాటు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి యాజమాన్యం సమతుల్య ఎరువుల వినియోగం పురుగు తెగుళ్ల సమగ్ర నివారణ, పంట అనంతర నిర్వహణ మార్కెటింగ్ అవకాశాలు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై రైతులకు సవివరంగా వివరించారు
అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ విధానాలను అవలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు మామిడి వంటి ఉద్యాన పంటలు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు
రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు నాణ్యమైన నాట్లు నీటి సంరక్షణ పద్ధతులు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యాన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ఉద్యాన పంటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు విధానాలతో ముందుకు సాగాలని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు
రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఎమ్మార్వో మజీద్ మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ వెంగాళాపూర్ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి రాజేశ్వర్ రాపల్లి సర్పంచ్ బుర్ర బుమన్న గౌడ్ గోలి గంగారెడ్డి మరియు ఉద్యాన శాఖ అధికారులు శాస్త్రవేత్తలు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆకలితో అలమటించే వారికి అన్నమే అభయం.. గూడెం మహిళల సేవా యజ్ఞం అందరికీ ఆదర్శం

ముస్తాబాద్, జూలై 6 ( ప్రజా జ్యోతి ): ప్రతిరోజూ రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు సొంత ఖర్చుతో ఆహారం అందిస్తున్న అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలు కలిసి ఏర్పాటు చేసిన అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామంలో ఆకలితో బాధపడే వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఎవరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఈ మహిళలు ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ఫౌండేషన్ సభ్యులైన కుర్ర సావిత్రి, బొప్ప విజయలక్ష్మి , బొప్ప పద్మలత, పిల్లలమర్రి విజయ, మద్దివేని స్వరూప తమ సొంత నిధులతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం తయారు చేసి అవసరమైన వారికి అందిస్తున్నారు. వయోభారం, అనారోగ్యం లేదా వికలాంగత్వం కారణంగా బయటకు రాలేని వారి ఇళ్లకే స్వయంగా వెళ్లి ఆహారం అందించడం ఈ సేవలో ప్రత్యేకత. ఈ సేవా కార్యక్రమం కోసం రోజుకు సుమారు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు తావివ్వకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. ఆకలితో ఉన్న వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు లభించే గొప్ప సంతృప్తి అని ఫౌండేషన్ సభ్యులు చెబుతున్నారు. ఆహారం అనేది ప్రతి మనిషి ప్రాథమిక అవసరమని, ఆ అవసరాన్ని తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో ఈ మహిళలు నిరంతరం కృషి చేస్తున్నారు. వారి సేవల వల్ల పలువురు వృద్ధులు, వికలాంగులు, ఒంటరిగా జీవిస్తున్న నిరుపేదలకు ప్రతిరోజూ భరోసా లభిస్తోంది. గ్రామ ప్రజలు, స్థానికులు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యుల సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా దృక్పథం సమాజానికి స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడుతున్నారు. గూడెం గ్రామం నుంచి ప్రారంభమైన ఈ మానవతా యజ్ఞం మరింత విస్తరించి, అవసరంలో ఉన్న మరెందరికో అండగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. సమాజంలో ఇంకా మానవత్వం సజీవంగా ఉందని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఎంతటి మార్పునైనా తీసుకురావచ్చని గూడెం గ్రామానికి చెందిన ఈ ఐదుగురు మహిళలు తమ కార్యాచరణతో నిరూపిస్తున్నారు.





# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు కార్యకర్తలకు స్ఫూర్తి

– బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 125వ జయంతి వేడుకలు

ముస్తాబాద్, జులై 6 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్: భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశ రాజకీయాల్లో జాతీయవాదానికి బలమైన పునాదులు వేసిన మహానేత డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ సమైక్యత, జాతీయవాద సిద్ధాంతాల కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1951లో భారతీయ జనసంఘ్ను స్థాపించి దేశభక్తి భావజాలానికి రాజకీయ రూపం ఇచ్చిన గొప్ప దార్శనికుడని, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరు" అనే నినాదంతో జమ్మూ–కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడి భారత సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడని అన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చూపిన జాతీయవాద మార్గమే నేడు భారతీయ జనతా పార్టీకి బలమైన పునాదిగా నిలిచిందని, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, ఉప సర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యుడు మరుగల వేణుగోపాల్, పప్పుల శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు ధీటి సత్తయ్య, చిర్రం మహేష్, పున్నం అనిల్, దొరగండ్ల



చంద్రశేఖర్, యాదగిరి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి నిధుల మంజూరుపై ఆది శ్రీనివాస్‌కు పాలాభిషేకం

భీమారం జూలై 6 ప్రజా జ్యోతి
చందుర్తి–మోత్కరావుపేట రహదారి అభివృద్ధి పనులకు రూ.17.06 కోట్లు, తండ్రియాల్ ఎక్స్ రోడ్–కొడిమ్యాల్ రహదారికి రూ.14.49 కోట్లు, వేములవాడ–సిరికొండ రహదారి అభివృద్ధికి రూ.88.45 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రహదారుల అభివృద్ధితో చందుర్తి, మోత్కరావుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుం



దని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.రోడ్డు అభివృద్ధి నిధుల మంజూరుకు సహకరించిన రోడ్లు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కూడా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, ఉపాధ్యక్షుడు తోకల నర్సయ్య, జిల్లా నాయకుడు నీరటి మల్లేశం, సర్పంచులు పుల్లూరి ఉమారాణి, దేవయ్య, దాసరి గణేష్, ఇట్టేడి రాజిరెడ్డి, బొమ్మెన ప్రశాంత్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, సోషల్ మీడియా ఇన్‌చార్జి భూరం అరుణ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బీసీ సాధికార సంఘం యూత్ మండల అధ్యక్షుడిగా మామిండ్ల స్వామి నియామకం

ముస్తాబాద్, జూలై 6 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బీసీ సాధికార సంఘం యూత్ మండల అధ్యక్షుడిగా మామిండ్ల స్వామిని బీసీ సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య సంయుక్తంగా నియమించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ, బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు, అలాగే 42 శాతం రిజర్వేషన్



సాధించే వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీ కులాలను ఐక్యపరుస్తూ బీసీ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బడ్జెట్‌లో బీసీలకు కేటాయించాల్సిన నిధులను పూర్తిస్థాయిలో కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విస్మరిస్తోందని విమర్శించారు. దీనిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు.
మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో బీసీ సాధికార సంఘం కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని బీసీ కులాలను ఐక్యపరుస్తూ వారి హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకుడు మహమ్మద్ జహంగీర్, తెర్లుమద్ది సర్పంచ్ బైతి నవీన్, మండల ఉపాధ్యక్షుడు బాలయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తుమ్మనపల్లి శేఖర్, యూత్ మండల అధ్యక్షుడు మామిండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికినిదు లమంజూరు. హర్షంవ్యక్తంచేసిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ,జులై,6:ప్రజాజ్యోతి.
రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రం గంగానర్సయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 సంవత్సరాల క్రితం తనను జడ్పిటిసి గా గెలిపించి అండగనిలిచిన మిడ్జల్ ప్రజలకు కృతజ్ఞత తెలుపుతూ అభివృద్ధి పనులు ఎలా ప్రారంభించారో అదే విదంగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా తనను 30 సంవత్సరాలు గా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు అలాగే జడ్పిటిసి గా ఆదరించిన ఉమ్మడి చందుర్తి రుద్రంగి మండలాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకవస్తున్నారని అన్నారు.2 కోట్లతో పోలీస్టేషన్ భవనం,2 కోట్లతో ఏమ్మార్వో ఆఫీసులకు నిధులు



మంజూరు చేయడం జరిగిందని తాజాగా రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు.సర్పంచ్ గండి నారాయణ మాట్లాడుతూ,నిన్నటి రోజున 200ల కోట్ల రూపాయలతో ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని మళ్ళీ ఇప్పుడు రహదారుల నిర్మాణానికి 122 కోట్లు మంజూరు చేయడన్నీబట్టి నియోజకవర్గంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఎంత అభిమానం ఉందో అర్ధమవుతుందని అన్నారు.నిరంతరం నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న గత బిఅరెస్ పాలకులు రహదారిని పట్టించుకోలేదని అన్నారు.నియోజకవర్గ సమస్యలు ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా ప్రభుత్వ విప్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి ద్యేయంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## డిస్పెన్సరీ సమస్యలు పరిష్కరించండి

★ డిప్యూటీ సీఎంఓతో వైస్ ప్రెసిడెంట్ కోటి



**సత్తుపల్లి జులై06(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియాలోని స్థానిక డిస్పెన్సరీ సమస్యలపై ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు హాస్పటల్ డిప్యూటీ సీఎంఓ అయిన నరసింహారావుతో సోమవారం చర్చించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియాలోని డిస్పెన్సరీలో మహిళా డాక్టర్ నియమించాలని, అదేవిధంగా ఫార్మసిస్టు, లాబ్ టెక్నీషియన్ లను స్టాఫ్ నర్స్ లను పెంచాలని, ఆయన తో చర్చించినారు. ఏరియా అయిన సందర్భంగా హాస్పిటల్ ని కూడా 10 పడకల హాస్పటల్ గా మార్చాలని ఆయనకుతెలిపినారు. పై సమస్యలపై డాక్టర్ నరసింహారావు స్పందిస్తూ సీఎం ఓ, యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా, ప్రయత్నిస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్,జె వి ఆర్ పిట్ సెక్రటరీ సీతారామ రాజు,మురళి,కేడం కోటేశ్వరరావు ఐ ఎన్ టి సి నాయకులు ఇక్బాల్ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

### సీజనల్ వ్యాధుల

## పట్ల జాగ్రత్తగా ఉండాలి

★ ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి:** వర్షాకాలం వచ్చి సీజనల్ వ్యాధులప్రబలకుండా చూసుకోవాలని ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. సింగరేణి మండలం పాటిమీదగుంపు, బాజుమల్లాయి గూడెం ,చీమలపాడు గ్రామపంచాయతీలను సోమవారం ఆయన సందర్శించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలవకుండా చూడాలని, ప్రతిరోజు చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయించాలని, ఇంకుడు గుంటలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు, సెక్రటరీలకు సూచించారు. అదేవిధంగా పల్లె ప్రకృతి వనాలను, డంపింగ్ యార్డ్ లను, స్మశాన వాటిక లను సందర్శించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. 15 రోజులలోగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గుగులోత్ సుజాత సంతోష్, కోరం కోటమ్మ,మాళోత్ లలిత భావ్ సింగ్ , కార్యదర్శులు అశోక్, తమ్మినేని పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### 83 మంది లబ్ధిదారులకు

## రూ.23.35 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

★ పేదల వైద్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది
★ ఎమ్మెల్యే కోరం కనకయ్య






**టేకులపల్లి, జూలై 6, ప్రజాజ్యోతి:** ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలకు నోచుకోలేని పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అండగా నిలుస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 23.35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య చికిత్సల కోసం పేదలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం అనేక నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

★ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
★ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సూపరవైజర్ భవాని సేవలు అభినందనీయం

★ సత్కరించిన అంగన్వాడీ టీచర్స్ ఆయాలు



**వేంసూరు. జూలై 6 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన కొమ్మి నే పల్లి. భవాని మండల పరిధిలోని వెంకటాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టులో 7. వతేది 2018లో సూపర్వైజర్ గా చేరారు. ప్రస్తుతం భవాని దమ్మపేట మండల ప్రాజెక్టుకు ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ కాబడిన సూపర్వైజర్ కొమ్మినేపల్లి. భవానీని బీరపల్లి సెక్టార్ లోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె స్థానంలో గంగాజలం విధుల్లో చేరారు. బీరాపల్లి సెక్టార్ నుండి బదిలీ లో భాగంగా దమ్మపేట ప్రాజెక్టుకు బదిలీ అవ్వడం జరిగింది. ప్రతి వారితో కలివిడిగా ఉండి మంచితనాన్ని సంపాదించారు. ప్రతి వారికి ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. బడిని మానివేసిన పిల్లలను తిరిగి మరల పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేశారు. గర్భిణీ ఆరోగ్య పరీక్షలు హాస్పటల్ నందు చేర్పించే విషయంలో కృషి చేయడం జరిగిందని భవాని అన్నారు. వియం బంజార గురుదక్షిణ ఫౌండేషన్ వారి నుండి వేంసూర్ మండలానికి మండలానికి ఎల్ఈడి టీవీలు బహుమతిగా ఇచ్చినందున తమ సెక్టార్ పరిధిలో వారికి ఇవ్వడం జరిగింది అన్నారు. మండలానికి ఆ ఎల్ఈడి టీవీలు బహుమతిగా ఇచ్చారని అన్నారు అంగన్వాడి కేంద్రాలకు స్కూల్ లో విద్యకు ఆయా గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో కుర్చీలు పాలకులు, బలపాలు మూడు నుండి 6 సంవత్సరాల పిల్లలకు వితరణంగా ఇచ్చామని అన్నారు. అదేవిధంగా కరోనా కష్టకాలంలో పిల్లలను ఆదుకోవడం జరిగిందన్నారు. గర్భిణీ సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రసనలు సెక్టార్ పరిధిలో చేయించటం జరిగిందన్నారు. గ్రామస్తులతో అంగన్వాడి టీచర్లతో ఆయాలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారితో వర్క్ చేయించడం జరిగిందన్నారు పై అధికారుల ఆదేశాలను బేఖాసరు చేయకుండా కిందిస్థాయి వారికి తెలియజేస్తూ వారి పనిని వారికి కేటాయిస్తూ సకాలంలో పనిని పూర్తి చేయించడం జరిగిందన్నారు ఉద్యోగ బాధ్యతను నిర్వహించడంలో తన వంతు కృషి చేశానని ఈ సందర్భంగా అధికారులకు మండల ప్రజలకు అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ఆశ వర్కర్లకు పాత్రికేయ సోదరులకు అందరికీ భవానికృతజ్ఞతలు తెలియజేశారు.

# వేంసూర్ హైస్కూల్లో దివ్యాంగుల పిల్లలకు భవిత సెంటర్ ఏర్పాటు



**వేంసూరు జులై 6 ప్రజాజ్యోతి** మండలంలో వేంసూరు జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ నందు దివ్యాంగుల పిల్లలకు సంబంధించిన భవిత సెంటర్ ను సర్పంచ్ ఫక్రుద్దీన్ ప్రారంభించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు దివ్యాంగుల పిల్లల అవసరాలను తీర్చే ఐఈడి ఉపాధ్యాయుడు నాగేశ్వరావు కాంప్లెక్స్ హెచ్ఎం సుధాకర్ రెడ్డి నరసింహారావు వివిధ గ్రామాల నుండి వచ్చిన పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సర్పంచ్ పక్రుద్దీన్ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉన్న పిల్లలకు



భవిత సెంటర్ ను వినియోగించుకోవాలని, నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు అదేవిధంగా ప్రత్యేక ఐ ఈ డి ఉపాధ్యాయులు నాగేశ్వరావు మాట్లాడుతూ పిల్లలకు సంబంధించి వటువంటి భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ పిల్లలకు కావలసిన విద్యార్థులతో పాటు విద్యతోపాటు ఉపకరణాలు ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ ఎస్కార్ట్ ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ గర్ల్స్ అండ్ రీడర్ అలవెన్సుస్ సేవలు అన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు, కాంప్లెక్స్ హెచ్ఎం సుధాకర్ రెడ్డి కూడా స్కూలు తరఫున కావలసిన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

★ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ★ పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్
★ జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి.నారాయణమూర్తి,హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి.సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె. వెంకన్న,గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా,ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం. సిద్దిక్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు యోగ

## మ్యాట్లు, టీ-షర్ట్‌ల పంపిణీ

★ విద్యతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలి
★ ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి,జూలై 06,ప్రజాజ్యోతి:** విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రతిరోజూ యోగను జీవితంలో భాగంగా చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు యోగ మ్యాట్లు, టీ-షర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగ సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని అన్నారు. మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు విద్యలో ఉన్నత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్య, ఆరోగ్యం, క్రీడలకు సంబంధించిన అన్ని రంగాల్లో అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు యోగ మ్యాట్లు, టీ-షర్ట్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సులానగర్ గ్రామంలో కాంగ్రెస్

## పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలు

★ పార్టీ బలోపేతంలో గ్రామ కమిటీలదే కీలక పాత్ర: కోరం సురేందర్



**టేకులపల్లి, జూలై06, ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలను సోమవారం మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సంస్థాగత బలోపేతం,గ్రామ స్థాయిలో కార్యకలాపాల విస్తరణ లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరం సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంలో గ్రామ శాఖ కమిటీల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ తరఫున నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సేవలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొడ్డు అశోక్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఉండేటి దేవరాజు, పూనెం సమ్మయ్య ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులు, కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఆళ్ళపల్లి కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు వాసం శ్రీకాంత్‌కు

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల శుభాకాంక్షలు



**ఆళ్ళపల్లి, జూలై6 (ప్రజాజ్యోతి)** మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వాసం శ్రీకాంత్ సోమవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని వాసం శ్రీకాంత్‌కు సూచించారు. ఆళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పివోకేలో మళ్లీ నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే.. తమకు ఇతర మార్గాలు ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది. కాగా.. జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'మాకు భారత్ సహాయం కావాలి.



ఆహారపదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి' అని ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తోన్న పాక్.. ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిదని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నిరోజులుగా పీఓకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళనలకు మద్దతు ఇస్తున్న జేఏఏసీని పాక్ ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించింది. ఈ కమిటీకి చెందిన 600 మంది నాయకులు, కార్యకర్తలను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. నిరసనకారులను అణచివేయడానికి పీఓకేలోకి వెళ్తున్న నిత్యావసర సరకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంది.

# పాత ఫర్నీచర్ సేకరణకు జీహెచ్ఎంసీ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

సోఫాలు, కుర్చీలు, టేబుళ్లు వంటి భారీ వ్యర్థాలను ఇకపై రోడ్లపై, మురుగు కాలువల్లో పడేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. పాత పరుపులు, ఫర్నిచర్‌ను ఇళ్ల వద్ద నుంచే ఉచితంగా సేకరించే ప్రత్యేక సేవను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ తన అధికారిక 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా భారీ వ్యర్థాలను వీధులు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో పడేయకుండా నూతన సేవను వినియోగించుకోవాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది. ఈ మార్పు హైదరాబాద్ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ దోహదం చేస్తుందని పేర్కొంది. ఇంటి వద్దకే వచ్చి పాత పరుపులు, ఫర్నిచర్‌ను ఉచితంగా సేకరించి, సురక్షితమైన, శాస్త్రీయ విధానంలో రీసైక్లింగ్ చేస్తామని జీహెచ్ఎంసీ తెలిపింది. ఇందుకోసం క్యూఆర్ (ఖీఖీ) కోడ్‌ను స్కాన్ చేసి డోర్‌స్టెప్ పికప్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని సూచించింది. ప్రస్తుతం ఈ సేవ తమ పరిధిలోని ఆరు జోన్లలో అందుబాటులో ఉందని జీహెచ్ఎంసీ తెలిపింది. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని వెల్లడించింది. సేవా పరిధిని కవరేజ్ మ్యాప్ ద్వారా తెలుసుకుని, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఉచిత పికప్‌ను బుక్ చేసుకోవాలని సూచించింది. భారీ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జీహెచ్ఎంసీకి అప్పగించడం ద్వారా పరిశుభ్రమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

# డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. సోదాల సందర్భంగా సుమారు రెండు కిలోల బంగారం, 20 కిలోల వెండి, 23 విదేశీ మద్యం సీసాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే స్థిర, చరాస్తులకు సంబంధించిన పలు కీలక పత్రాలను కూడా పరిశీలించినట్లు సమాచారం.



సోదాల అనంతరం భీమ్‌రెడ్డి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఏసీబీ అధికారులు అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. కేసులో స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ, వాటి మూలాలు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలపై ఏసీబీ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. డీఎస్పీ స్థాయి అధికారిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# బీర్కూరు గురుకులంలో ఫుడ్ పాయిజనింగ్

నిజామాబాద్,జూలై 6(ప్రజాజ్యోతి): బీర్కూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం రాత్రి భోజనం వికటించి 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే 108 అంబులెన్స్ లో బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాత్రి 12 మంది విద్యార్థులను ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. కాగా సోమవారం మరో ఐదుగురి విద్యార్థులను బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. 15 మంది విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని వారిని డిశ్చార్జ్ చేసినట్లు, మరో ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బీర్కూర్ మండల వైద్యాధికారిని శ్రీలేఖ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటలకు భోజనం చేయగా కొంతమంది విద్యార్థులకు వాంతులు, విరోచనాలు మొదలయ్యాయని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం ఉదయం బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ బాన్సువాడ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు.

# ఖమ్మం జిల్లా లో ప్రైవేటు స్కూళ్ల నిలువుదోపిడీ

## సామాన్య ప్రజలు, పలు ప్రజా సంఘాలు, ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

### సామాన్యుల పై ఫీజుల భారం.. రెండవ వ తరగతి పుస్తకాలకే రూ 5 వేల వసూలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా లో ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయి.చదువును వ్యాపారంగా మార్చేసి, సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుతున్నా ప్రైవేటు విద్యా సంస్థలు, నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న, విద్యాశాఖ అధికారులు. నిబంధనలకు విరుద్ధంగా అన్ని పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, విక్రయిస్తూ, లక్షల రూపాయల దోపిడీకి తెరలేపినా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని, కూర్చోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పుస్తకాల పేరుతో అడ్డగోలు వసూళ్లు:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరపకూడదు కానీ, యాజమాన్యాలు బహిరంగంగానే పుస్తకాల విక్రయాలు జరుపుతున్నాయి. కనీసం రెండో తరగతి చదివే చిన్నారి పుస్తకాలకే ఏకంగా రూ. 5,000 వసూలు చేస్తున్నారంటే పై తరగతుల విక్రయానికి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు లభించే పుస్తకాలను, తామే స్వయంగా ముద్రించాము అనే నెపంతో నాలుగింతలు అదనపు ధరలకు విక్రయిస్తూ, తల్లిదండ్రుల నెత్తిన భారీ భారాన్ని మోపుతున్నారు.



**విద్యాశాఖ అధికారులు కంటితుడుపు తనిఖీలేనా?**

ఈ అక్రమాలపై విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత మొరపెట్టుకున్నా అధికారుల్లో చలనం కరువైంది. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే, కేవలం కంటితుడుపు తనిఖీలు చేసి, చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్ర బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల ఈ మౌనం వెనుక ప్రైవేట్ యాజమాన్యాలతో ఉన్న అంతర్గత ఒప్పందాలే కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన:**

పిల్లలకు మంచి చదువు చెప్పించాలనే ఆశతో ప్రైవేట్ స్కూళ్లలో చేరిపిస్తే, ఫీజుల కంటే పుస్తకాలు, ఇతర వస్తువులకే వేల రూపాయలు గుంజుతున్నారు.సామాన్యులం ఈ భారాన్ని మోయలేకపోతున్నాం.అధికారులు ఇప్పటికైనా స్పందించి, ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.విద్యాశాఖ అధికారులు పై, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై తక్షణ చర్యలు చేపట్టాలి.లాభాపేక్షే ధ్యేయంగా సాగుతున్న ప్రైవేటు విద్యాసంస్థల వైఖరిని అదుపు చేయకపోతే సామాన్య పిల్లలకు చదువు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై,స్థానిక విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పుస్తకాల దోపిడీని అరికట్టి సామాన్య కుటుంబాలకు న్యాయం చేయాలని ఖమ్మం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తరువాయి కథనం త్వరలో..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథ పురం(మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా



హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ



నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు,ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు,వాహనాల పార్కింగ్,ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం,నిరంతర విద్యుత్ సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ,తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు,అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్,రెవెన్యూ,పోలీసు,విద్యుత్,పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాలకు అండ ఎమ్మార్పీఎస్ జెండా

## బత్తిన సుధాకర్ మాదిగ

రంగారెడ్డి జూలై 6 (ప్రజా జ్యోతి) : పీడిత వర్గాలకు అండ ఎమ్మార్పీఎస్ జెండా అని ఎల్బీనగర్ ఇన్చార్జి బత్తిన సుధాకర్ మాదిగ అన్నారు. హస్తినాపురం డివిజన్



పరిధిలో సుభాష్ చంద్రబోస్ కాలనీ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు హుస్సేన్ మాదిగ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఉద్యమ చరిత్రలో మూడున్నర దశాబ్దాల పాటు సుదీర్ఘంగా పోరాడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం మాదిగ దండోరా అని గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మన కల్పించిన రిజర్వేషన్ ఫలాలను జనాభా తమాషా ప్రకారం పంచుకోవాలని పోరు చేసిన మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగలు నాయకత్వంలో వర్గీకరణ పొలాలు సాధించినాము. పీడిత వర్గాల పక్షాన అనేక ఉద్యమాలు చేసి వృద్ధులు వికలాంగులు ఆకలికేకల పోరు ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రజల పక్షాన ప్రభుత్వాలతో పోరాడి సాధించిన చరిత్ర మనకున్నదని తెలిపారు. సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను జాతి ప్రజలకు విద్య విజ్ఞానం నైపుణ్యాన్ని సాధించుకో వాల్సిన అవసరం ఉన్నదని విజ్ఞప్తి చేసినారు. నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ బస్తీ అధ్యక్షుడిగా రాము మాదిగ ,ఉపాధ్యక్షుడిగా కృపా రాజు , కార్యదర్శిగా రామకృష్ణ , అయ్య స్వామి , బాతు రాజు, శ్రీరాములు, చిరంజీవి లను ఎన్నుకున్నారు.

# కోట్లలో ఆస్తులు!?

మొదటిపేజీ తరువాయి..

ది హిందూ రిపోర్ట్ చేసింది.సోదాల్లో బయటపడిన ఆస్తుల్లో హైదరాబాద్‌లోని వెసెల్లా మెడోస్ (ఇబ్రాహీంబాగ్)లో విల్లా, టెలికామ్ నగర్‌లో G+2 ఇల్లు పెంత్‌హౌస్‌తో, గచ్చిబౌలి, టెల్లాపూర్‌లో ఫ్లాట్లు, మనికొండలో కమర్షియల్ ప్రాపర్టీలు, నాగోల్, పటాంచెరు, ప్రగతి రిసార్ట్స్‌లో ప్లాట్లు, సంగారెడ్డి, వికారాబాద్, జహీరాబాద్, షామ్షాబాద్, మొమిన్‌పేట్‌లో వ్యవసాయ భూములు, కర్ణాటకలో కొన్ని ఆస్తులు ఉన్నాయి. ఒక రాక్ సాండ్ మైనింగ్ కంపెనీలో రూ.75 లక్షల ఇన్వెస్ట్‌మెంట్ కూడా గుర్తించారు. భీమ్‌రెడ్డి కూతురు పేరిట ఫ్లాట్, స్నేహితుడి పేరుతో ఫార్మ్‌హౌస్ వంటివి ఉన్నాయి. ఈ కేసులో అత్యంత ఆసక్తికరమైన అంశం భీమ్‌రెడ్డి డైరీ. మే నెలలో భార్యతో కలిసి చార్ ధామ్ యాత్రకు వెళ్లే ముందు ఆయన స్వయంగా డైరీలో సుమారు 20 ఆస్తులు, బకాయిలు, అప్పులు, బినామీల వివరాలు రాశారు. ఆస్తులను కుటుంబ సభ్యుల మధ్య ఎలా పంచాలనే సూచనలు కూడా ఉన్నాయి. ఈ డైరీ పేజీల ఫొటోలను వాట్సాప్ ద్వారా తన ఇద్దరు కొడుకులకూ పంపారు. ఏసీబీ అధికారులు భార్య దగ్గరున్న డైరీని స్వాధీనం చేసుకుని, దాన్ని ప్రధాన ఆధారంగా ఉపయోగించి 15 బినామీలను గుర్తించారు. మాజీ హోమ్ గార్డు పేరుతో జహీరాబాద్‌లో 45 ఎకరాలు ఉన్నాయి. మొమిన్‌పేట్‌లో 2 ఎకరాలు, ముచింతల్‌లో 4.2 ఎకరాలు, తెల్లాపూర్‌లో వాచ్‌మన్ పేరుతో ఫ్లాట్లు వంటి వాటి గురించి డైరీలో రాశారు. మధ్యవర్తుల పేర్లు కూడా ఉన్నాయి. రూ.2 కోట్ల బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, రూ.60 లక్షల విల్లా కొనుగోలు వివరాలు కూడా ఉన్నాయి. మొదటి సోదాల సమయంలో ఆరోగ్య సమస్యల (బీపీ పెరగడం) కారణంగా భీమ్‌రెడ్డిని హాస్పిటల్‌కు తరలించారు. అయితే తర్వాత ఏసీబీ ఆయన్ని అరెస్టు చేసింది. ఏసీబీ కోర్టు ముందు హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. బినామీదారులు, మధ్యవర్తులు, కుటుంబ సభ్యుల నుంచి స్టేట్‌మెంట్లు తీసుకోనున్నారు. నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని డిజిటల్ ఆధారాలు పరిశీలిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లోని 13 ఎకరాల పూర్వీకుల భూమిని ఈ కేసులో చేర్చలేదు.ఈ కేసు తెలంగాణ పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. భీమ్‌రెడ్డి గతంలో జెడ్చర్ల సీఐ, పటాంచెరు DSPగా పనిచేశారు. ఏసీబీ దర్యాప్తు మరిన్ని ఆస్తులను బయటపెట్టవచ్చని అంచనా. ఈ సంఘటన అవినీతి నిర్మూలనపై ప్రభుత్వం మరింత కఠినంగా ఉండాలనే డిమాండ్‌ని తెరపైకి తెస్తోంది. ఒక్క అధికారే ఇంతలా కూడబెడితే.. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా ఎంత మంది అధికారులు.. ఎంతలా కూడబెట్టారో, ఎంతమందిని జలగల్లా పీక్కుతిన్నారో అనే సందేహాలు కలుగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం పూర్తి ప్రక్షాళన చేస్తే, మరింత మంది అవినీతి బకాసురులు బయటకు వస్తారనే ప్రచారం సాగుతోంది.

# నిర్లక్ష్యంగా బిఎల్‌వోల వ్యవహారం

## ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్,జూలై6(ప్రజాజ్యోతి): బీఎల్‌వోలు రాష్ట్ర వ్యాప్తంగా సక్రమంగా పని చేయటం లేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఎన్నిక లసంఘాన్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



సుదర్శన్ రెడ్డిని వినోద్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ ఎల్. రమణ, సోమా భరత్, కర్నె ప్రభాకర్, వై సతీష్ రెడ్డి, సుమిత్రానంద్ కలిశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున సీఈవోకు వినపతి పత్రం అందించామన్నారు. సర్ కోసం బీఆర్ఎస్ పార్టీ ఒక ప్రత్యేక కమిటీ వేసింది. ఈ కమిటీ బీఎల్‌వోలు, బీఎల్ఏలతో కలిసి పనిచేయటం కోసం వీళ్లని నియమించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా వినతులు మాకు వచ్చాయి. అవన్నీ సీఈవో సుదర్శన్ రెడ్డికి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్ ఓటర్లకు ఇవ్వడం లేదు. చాలా మందికి ఇంకా ఫామ్ అందలేదన్నారు. 20 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇంకా సమయం పెంచాలని సీఈవోను కోరినట్లు ఆయన వివరించారు. అలాగే కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఈ విషయాలు వెల్లడిస్తామని చెప్పారు.డూప్లికేట్ ఓట్లు విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కోరాం. ఇక్కడ అక్కడ రెండు ఓట్లు ఉన్నాయి. అలాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చర్యలు తీసుకోలన్నారు. దీనిపై అవగాహన కల్పించాలి అని సూచించారు. అలాగే పేర్ల విషయంలో గందరగోళం ఉంది. వీటిపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని, బీఎల్‌వోలకు తగిన సూచనలు చేయాలన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967